




నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 30 శనివారం, అక్టోబర్ 25, 2025 , పేజీలు - 12 వెల : 2/-




## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

**- ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు**

తొలి అక్షరం/పాట్నా, అక్టోబర్ 24: బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్'పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ మిగతా2లో...

# గమ్యస్థానం చేరకముందే
# ముగిసిన జీవితాలు

- ప్రైవేటు వోల్వో బస్సులో ఆహుతి అయిన 25 ప్రాణాలు
- తెల్లవారుజామున 3-10 గంటలకు జరిగిన సంఘటన
- సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ గుప్తా, జిల్లా కలెక్టర్, ఎస్పీ











కర్నూలు అక్టోబర్ 24:- మరి కొన్ని గంటల్లో గమ్యస్థానం చేరుకుంటామని హాయిగా కళ్ళు మూసి నిద్రపోయిన ప్రయాణికులు ఉన్నటుండి బస్సుకు నిప్పంటుకొని ఆ బస్సు మంటల్లోనే కాలి బూడిదయ్యారు... మరికొందరు ప్రమాదాన్ని గ్రహించి అత్యవసర ద్వారం పగలగొట్టి ప్రాణాలతో బయటపడ్డారు శుక్రవారం ఉదయం 3:10లకు జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరుకు బయలుదేరిన కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ వోల్వో బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని తీవ్రంగా మంటలు చెల్లరేగాయి. బస్సు డ్రైవర్, కండక్టర్ దిగి బస్సు కింద పడ్డ స్కూటర్ను తీసేందుకు ప్రయత్నించగా భీకరస్థాయిలో మంటలు చెల్లరేగాయి. ప్రమాదం జరిగిందని గ్రహించిన బస్సులోని మిగతా2లో...



2లో

## కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

- ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు
- అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్
- బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన




**విక్టోరియా పార్లమెంట్ సందర్శన**

హైదరాబాద్,అక్టోబర్24: ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శిం చారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం మిగతా2లో...

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు



హైదరాబాద్,అక్టోబర్24: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. మిగతా2లో...

## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం



2లో

## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?


- నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి
- బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్24: సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు మిగతా2లో...

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

**- సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు**



హైదరాబాద్,అక్టోబర్24: అంగ న్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా మిగతా2లో...

## తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ




2లో

# కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం

**అమరావతి, అక్టోబర్ 24:** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. ఈ ఘటన తనను ఎంతో కలిచి వేసిందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో 19 మంది సజీవ దహనం అత్యంత విషాదకరమని అన్నారు.మృతుల కు టుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందేలా చూడాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.**19 మంది సజీవదహనం..** కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు (DD01N 9490) హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో ఓ బైకును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తానికి విస్తరించడంతో భారీగా అగ్నికీలలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. అంతా నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న 42 మందిలో 19 మంది సజీవదహనమయ్యారు. మిగతా ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డారు. సమాచారం పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. ప్రమాదం తర్వాత ఘటనా స్థలం నుంచి ట్రావెల్స్ బస్సు డ్రైవర్, సిబ్బంది పరారయ్యారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు

### డయ్యూ డమన్లో రిజస్ట్రేష్..ఆల్టరేషన్
### సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు
### తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా




**హైదరాబాద్, అక్టోబర్ 24:** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారియరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పున ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేషన్ చేయించింది.

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకు నేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగిం చాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకి స్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడి పోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంత మంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ

**బీహార్,అక్టోబర్ 24:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది.అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది. అంతేకాదు, దశలవారీగా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు ఇటీవలే ఈసీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే తమిళనాడులోనూ 'సర్' నిర్వహించనున్నట్లు ఈసీ తాజాగా తెలిపింది. ఒక వారం రోజుల్లో రాష్ట్రంలో ఇది ప్రారంభం అవుతుందని శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలిపింది.అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది.

# జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగర్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# గమ్యస్థానం చేరకముందే ముగిసిన జీవితాలు

(మొదటి పేజీ తరువాయి)

కొందరు ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి ప్రాణాలు అరచేతులు పట్టుకొని బయటకు దూకేశారు. బస్సుకు అంటుకున్న మంటలతో సహాయం అందించలేని పరిస్థితి అక్కడిది. ఆ మంటల్లో చిక్కుకొని ప్రయాణికులు మాంసం ముద్దలా మారిపోయారు. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు సమాచారాన్ని ఎవరికి అందించాలో తెలియక అయోమయంలో పడ్డారు. గంటల వ్యవధిలో బస్సు పూర్తిగా కాలి బుడిదై అయిపోయింది. అగ్నిమాపక వాహనం వచ్చేలోపే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. సంఘటన వివరాలు తెలుసుకున్న హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డీజీపీ హరీష్ గుప్తా, డి ఐ జి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**అమరావతి, అక్టోబర్ 24:** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,అక్టోబర్24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

# ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. శాసన పక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

(మొదటి పేజీ తరువాయి)

సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం, అక్టోబర్ 25, 2025



# వికె బొగ్గుగనిలో సమస్యలు పరిష్కరించండి

**- గుర్తింపు సంఘం ఏఐటియుసి డిమాండ్**



**చర్చ, కొత్తగూడెం సింగరేణి:** వికె ఓసిలో బొగ్గు వెలికితీతను సింగరేణి కార్మికులతోనే చేయించాలని ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచి కార్యదర్శి వి.మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వికె ఓసిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఓసి మేనేజర్ మురళిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ జీకే ఓసి మూతపడిన తరువాత జెవిఆర్ ఓసికి డిప్యుటేషన్‌పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి పేరెంట్ మైన్ వికె ఓసికి తీసుకురావాలని కోరారు. వికె ఓసిలో పంపు ఆపరేటర్ యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు పర్మినెంట్ డిసిగ్నేషన్ ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని గుర్తింపు సంఘం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో వికె ఓసి పిట్ కార్యదర్శి ఎంఆర్‌కె ప్రసాద్, మెంగన్ రవి, కోటి, ప్రభాకర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు**




**చర్చ, సత్తుపల్లి:**అకాల వర్షాం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వము తక్షణమే ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని నీలం రామచంద్రయ్య భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన సత్తుపల్లి మండలంలో వరి, పత్తి పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని, రైతాంగం అరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చేసరికి అకాల వర్షాల వలన తడిసిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కారణం గా దెబ్బతిన్న వరి, పత్తికి ఒక ఎకరానికి రూ. 20 వేలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఏ. వెంకన్న, డివిజన్ నాయకులు గంట శ్రీనివాస్, అమర్లపూడి శరత్, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో సత్తుపల్లి వాసి క్షేమం





**చర్చ, సత్తుపల్లి:**కర్నూలు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనలో సత్తుపల్లికి చెందిన వ్యక్తి స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డాడు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ పరిధిలోని ప్రకాశం పంతులు రోడ్డుకు చెందిన మన్నేపల్లి సత్యనారాయణ హైదరాబాద్ డిఆర్టిఐలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆఫీస్ పని మీద గురువారం రాత్రి సత్యనారాయణ హైదరాబాదు నుంచి బెంగళూరుకు బయలుదేరాడు. కర్నూలు వద్ద బస్సు ప్రమాదం జరుగగా, అందులో నుంచి స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. స్వల్ప గాయాలతో బయటపడిన సత్యనారాయణ హైదరాబాద్ చేరుకున్నట్లు ఆయన తండ్రి తెలిపారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో జిల్లా పోలీస్ రక్తదాన

**- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**- పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు**







**నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్త దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి గారు ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 150 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ యువత ఎక్కువగా రక్త దానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు. పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ గారు అభినందిం చారు. అదే విధంగా పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాల్లో భాగంగా తెలం గాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్ లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ పోటీ ల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించబ డతాయి. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టో బర్ 30వ తేదీ లోపు సమర్పించాలి. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. అలాగే జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించాలని ఎస్పీ గారు సూచించారు.

# ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

**- డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య**





**చర్చ, సత్తుపల్లి:**ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి నిరంతరం కృషి చేయాలని ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోను సందర్శించి రికార్డులను పరిశీలించిన అనంతరం డిపో మేనేజర్ కార్యాలయం నందు డిపో ఏడీసీలు, కంట్రోలర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని కోరారు. ముందుగా డిపో గ్యారేజ్ పరిశీలించి, నిర్వహణపై తగు సూచనలు చేశారు. డిపో అభివృద్ధిలో ఉద్యోగులకు తిలక పాత్ర కాబట్టి వారితో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఈపీకే, ఓఆర్ పెరిగే విధంగా చూడాలని కోరారు. కల్లూరు బస్టాండ్, వియం బంజర్ బస్టాండులను పరిశీలించారు. గతంలో మాదిరిగా డిపో అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఏ బీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మెచ్చా చొరవతో గుంతల సమస్యకు తాత్కాలిక పరిష్కారం





**చర్చ, అశ్వారావుపేట:**అశ్వారావుపేట నియోజకవర్గంలో రోడ్ల సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. జగన్నాధపురం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు స్థానికులకు, ప్రయాణికులకు, వాహనదారులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఈ సమస్యపై గ్రామస్తులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఈ నేపథ్యంలో రహదారి సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు రంగంలోకి దిగి ఇటీవల రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద సెల్ఫీ కార్యక్రమాన్ని చేపట్టి, వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఎండగట్టారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఆవేదనను తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పట్ల మెచ్చా నాగేశ్వరరావు చొరవ చూపించారు. అధికారులు, అధికార పార్టీ నాయకులు కనీసం స్పందించకపోవడంతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనలతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ యువకులు సంచలన నిర్ణయం తీసుకొని తమ సొంత ఖర్చులతో రంగంలోకి దిగి గుంతల్లో వెట్ మిక్స్‌ను పోసి తాత్కాలికంగా వాటిని పూడ్చి, ప్రయాణికుల ప్రయాణానికి ఉపశమనం కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార పార్టీ వైఫల్యానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలవగా, బి.ఆర్.ఎస్. పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వంలో, ఆయన స్ఫూర్తితో యువత తమ సొంత ఖర్చులతో గుంతలను పూడ్చివేయడం బిఆర్ఎస్ పార్టీ ప్రజా పక్షపాతి నిబద్ధతను, మాజీ ఎమ్మెల్యే క్రియాశీలతను చాటిచెబుతోంది. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మెచ్చా నాగేశ్వరరావు కృషి చేస్తున్న తీరు పట్ల ప్రజలు అభినందిస్తున్నారు.

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

**-నాలుగు అంశాలపై వినతిపత్రం సమర్పణ**

**-ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ**





**చర్చ, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో%-% ఇన్‌చార్జి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావులతో కూడిన జిల్లా బృందం శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీని కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. ఈనెల 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్‌తోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఖమ్మం ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశా లలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా జరుగుతుందని ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశా లను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు
- నేటితరం యువత చైతన్యం కావాలి
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు




**చర్చ, ఖమ్మం:** రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బిఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపెయినర్, రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత చెల్లె(పెద్దమ్మ కూతురు)ని ఏడు నెలల గర్భవతిని చేసిన కేసులో శిక్ష



**నల్లగొండ జిల్లా :-**21 సంవత్సరాల కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా ఫోక్సో కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి రోజారమణి తీర్పు బాధిత మైనర్ బాలిక కు తల్లిదండ్రులు లేరు ... ఎవ్వరు దిక్కు లేరనే దారుణానికి ఒడిగట్టిన నిందితుడు. కట్టంగూర్ మండలం కురుమర్తి కి చెందిన సొంత పెద్దమ్మ కూతురు అయిన మైనర్ బాలిక(16 సంవత్సరాలు) ను రేప్ ఏడు నెలల గర్భవతిని చేసిన సంఘటనలో నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 09 జూన్ 2021న కేసు నమోదు పోలీసుల విచారణలో నల్లగొండ టౌన్ బొట్టుగూడ కు చెందిన చింతపల్లి నగేష్ సొంత చెల్లెలైన మైనర్ బాలికను మూడు రోజులు బొట్టుగూడలో ఉంచి రేప్ చేసినట్లు రుజువైంది.నిందితుని పై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 376,(2,506 ఖూజ 5ఱ) ),5(1),5(అ) తీ/ష 6 శీట ుాూజుూా ూాజు% కింద కేసు నమోదు క్రైమ్ నెంబర్ :214/2021234/202%లి నిందితుడికి 30,000 రూపాయల జరిమానా ... బాధిత ఎరాలికి 10,00,000 (పది లక్షల రూపాయల) పరిహారం, ఇవ్వాలని తుది తీర్పు ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వినిపించిన వాదనల్ను ఐవోలుగా ఎన్.సురేష్,వి.బాలగోపాల్, ప్రస్తుత ఎస్.హెచ్.ఓ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి వ్యవ హరించారు. లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేంధర్,సి.డి.ఓ వెంకటేశ్వర్లు,భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన

# అకాల వర్షాలను దృష్టిలో పత్తిని ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకురావాలని

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నల్గొండ జిల్లా ప్రతినిధి చర్చ**

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, మిల్లర్లతో ముఖాముఖి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పత్తిని కొనుగోలు చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిసిసిబి చైర్మన్లు పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. అంతేకాక తూకం యంత్రం ద్వారా తూకాన్ని పరీక్షించారు .తేమ 8 నుండి 12 శాతం లోపు ఉండేవిధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ రైతులకు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మునుగోడు పత్తి కొనుగోలు కేంద్రం అతి ముఖ్యమైందని,ఎల్ 1 సెంటర్ గా ఉన్న ఈ కేంద్రంలో గతంలో రైతులు ఇతర జిల్లాల నుండి పత్తిని తీసుకు వచ్చే వారని, అప్పుడు జిల్లా రైతులు పత్తిని అమ్మడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ,ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కపాస్ కిసాన్ యాప్ ను ఏర్పాటు చేసిందని, ఈ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి సరైన తేమ శాతంతో ,నాణ్యతా ప్రమాణాలతో ఉంటే అదేరోజు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక సీజన్లో రైతు మూడు సార్లు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, ఒకవేళ ఏదైనా కారణం చేత బుక్ చేసుకున్న స్లాట్ ను క్యాన్సల్ చేసుకోవచ్చని ,ఆ స్లాట్ అలాగే ఉంటుందని స్పష్టం చేశారు. మునుగోడు కేంద్రంలో 19000 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసే సామర్థ్యం ఉన్నందున చుట్టుపక్కల రైతులకు పత్తి అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులేదని చెప్పారు. ఈ రెండు మూడు రోజులు రైతులెవరు స్లాట్ ను బుక్ చేసుకోవద్దని, వర్షాలు తగ్గిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని,పత్తిని బాగా ఆరబెట్టి తీసుకురావాలన్నారు. ఒకవేళ వర్షంలో స్లాట్ బుక్ చేసుకుని వస్తే తేమ ఎక్కువగా ఉంటే తిప్పి పంపే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో రైతులు పూర్తిగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి బాలాజీ నింజె, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపి కృష్ణ ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మునుగోడు మండలం, కచలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు కొనుగోలు కేంద్రం వద్దే ఉండి ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని చెప్పారు

# అభివృద్ధి పక్షాన నిలబడాలి

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే జారె



**చర్చ, అశ్వారావుపేట:**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు మేలు చేసే విధానాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పక్షాన నిలిచి నవీన్ యాదవ్‌కు ఘన విజయం చేకూర్చే పనిలో భాగస్వామ్యం అయ్యి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించి అసెంబ్లీ కి పంపి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ ఔటర్ రింగ్ పై కారులో మంటలు!



**హైదరాబాద్, అక్టోబర్ 24(చర్చ):** కర్నూలు బస్సు ప్రమాదం ఘటన మరువక ముందే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ పై ఓ కారులో మంటలు చెలరేగాయి, స్థానికుల వివరాల ప్రకారం సిద్ధిపేట నుంచి హైదరా బాద్ కు శుభకార్యానికి వెళ్తున్న కారులో పటాన్చెరు ఓ ఆర్ ఆర్ పైకి రాగానే ఒక్కసారి గా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కారులో ఏడుగురు ప్రయాణిస్తు న్నారు. వారంతా సకాలంలో అప్రమత్తమై కిందికి దిగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది, అటుగా వెళ్తున్న పటాన్‌చెరు బీఆర్ఎస్ నేత మాణిక్ యాదవ్ వారికి సహకరించారు. కారులోని కుటుంబ సభ్యులు అంతా సురక్షితంగా బయటపడ గా, కారు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

# ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

- ప్రాథమిక కేంద్రాల్లో ఉన్న ఆశాలకు ఫీల్డ్ లెవల్లో అవగాహన






**కొత్తగూడెం, 24 అక్టోబర్‌చర్చ బ్యూరో** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం జిల్లా మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న ఐదు ప్రాథమిక కేంద్రాల్లో ఉన్న ఆశా కార్యకర్తలకు ఫీల్డ్ లెవల్లో వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం అయినది దీనిలో భాగంగా డాక్టర్ జయలక్ష్మి డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఎం సి హెచ్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల లోపు గర్భిణీ స్త్రీల నమోదు మరియు తద్వారా హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్ పోయేలా చూడాలని తెలిపారు కొత్త దంపతులకు తాత్కాలిక మరియు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించేలా ప్రోత్సహించాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తాగించడం ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని సకాలంలో శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించేలా చూడాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవెల్ లో 12 రకాల హెల్త్ సర్వీసులను అందించేలా చూడాలని తెలిపారు సకాలంలో గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు అలాగే ఎన్సిడి టీవీ ఎన్విపిడిసిపి కార్యక్రమాలపై కూడా వివిధ రకాల అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్ డాక్టర్ పుల్లారెడ్డి డాక్టర్స్ స్పందన మరియు సోమల సి హెచ్ ఓ మరియు డెమో సెక్షన్ స్టాఫ్ శ్రీనివాసరావు,ఈ రమాదేవి,డిపరంగిని పాల్గొనడం జరిగినది

# పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం మార్చాలని ఎమ్మెల్యే వినతి



**చర్చ, అశ్వారావుపేట:**పంచాయత్ రాజ్ ముఖ్య కార్యాలయం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఉండటం వలన ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు సేవలందించటంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో ములకలపల్లికి మార్చాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం పంచాయతీరాజ్, స్త్రీ%-%శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్కని హైదరాబాదులో కలిసి వినతిపత్రం అందచేశారు. సంక్షేమ పనుల పర్యవేక్షణ, ముఖ్యమైన కార్యకలాపాల నిర్వహణలో జాప్యం జరుగుతున్నందున ములకలపల్లి మండల కేంద్రంలో కార్యాలయ నిర్మాణానికి మార్చాలని, అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటు ఉందని తెలిపారు.

# పిట్టల అర్జున్ కుమార్తె వివాహ వేడుకలో తమ్మినేని



**చర్చ, అశ్వారావుపేట:**

దమ్మపేట మండలం ముకుందాపురం గ్రామంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు కుమార్తె వివాహానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన జంట కలకాలం సుఖ సంతోషాలతో ఆనందంతో గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ మెంబర్లు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, రేపాక శ్రీనివాసరావు, కె బ్రహ్మాచారి, కొక్కెరపాటి పుల్లయ్య, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి పాండు రంగారావు, జాజిరి శ్రీనివాసరావు, సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు బి మధు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి, ఎస్కే బీ.బి, చిరంజీవి నాయుడు, దమ్మపేట మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు సీనియర్ దొడ్డ లక్ష్మీనారాయణ అశ్వారావుపేట మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ ప్రసాద్. అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం జిల్లా కమిటీ సభ్యులు రమేష్. అశ్వారావుపేట మండల నాయకులు మడిపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు, మురారి, రఘు, కే శ్రీనివాసరావు, అప్పారావు, రామ్మోహన్ రావు, కేశవరావు, శ్రీనివాసరావు సిఐటయూ నాయకురాలు కే సత్య సిఐటియూ వివిధ రంగాల నాయకులు జిల్లా సిపిఎం మండల సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులుగా మాదిగలకు అవకాశం కల్పించాలి: మోదుగు జోగారావు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష స్థానానికి మాదిగ కులస్తులను ఎంపిక చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు కోరారు. స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో జోగారావు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే జిల్లా అధ్యక్షులు పదవులలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఏ.ఐ.సి.సి. కార్యవర్గ కమిటీని కోరినారు. ఈ సమావేశంలో పి.వెంకన్న, సి.కళ్యాణ్, బి. మురళి, కే.మహేష్ పాల్గొన్నారు.

# వర్షాకాలం పంటకు విస్తీర్ణం, పంటల రకాలు, జాతీయ గణాంక విభాగం అధ్యయనం

**- తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్ అజిత్ కుమార్**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**జాతీయ గణాంక విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు జాతీయ గణాంక కార్యాలయం ( నేషనల్ స్టాటస్టిక్ ఆఫీస్) తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్. అజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అయన నల్గొండ జిల్లా, అన్నేపర్తి గ్రామంలో సుమారు 20 సర్వే నంబర్లలో పంటపొలాలను పరిశీలించారు .ముఖ్యంగా 20 సర్వే నంబర్లలో నాలుగు విభాగాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల పంటలు ,నీటి వసతి ,విత్తన రకం, తదితర అంశాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .ప్రతి సంవత్సరం ఆయా సీజన్లో జాతీయ గణాంక విభాగం ద్వారా ఇలాంటి అధ్యయనం చేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నల్గొండ తహసిల్దార్ కే. పరుశురాం ,ఎంపీఎస్ఓ శేఖర్ రెడ్డి, గ్రామ పాలనాధికారి తదితరులు ఉన్నారు.

# పి.డి.ఎస్.యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఖమ్మం జిల్లా 22వ మహాసభ ఖమ్మం జెడ్పీ హాలులో నిర్వహించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గన్ని పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ ప్రకటించారు. అధ్యక్షుడిగా టి సంతోష్, కార్యదర్శిగా ఎ.గోపిచంద్,




కోశాధికారిగా టి. రాజేష్, కార్యవర్గ సభ్యులుగా లోకేష్, మనోహర్, కె చందు, కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకొని, పలు అంశాలపై తీర్మానాలు చేసుకోవడం జరిగింది.

# స్టేడియంను శుభ్రపరచాలి: గుత్తుల సత్యబాబు, బాక్సింగ్ కోచ్

**చర్చ,** ప్రకాశం స్టేడియంలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తక్షణమే తొలగించాలి. సభలు, సమావేశాలు, స్టాళ్లుఏర్పాటు చేసిన ప్రతీసారి చెత్త వల్ల క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. మందు బాటిళ్లు పడేయడంతో అవి పగిలిపోయి క్రీడాకారులకు గుచ్చుకుని గాయపడుతున్నారు. సంబంధితస్టాళ్లు, సభలు, సమావేశాలు జరిగినప్పుడు చెత్త వేయకుండా కఠినంగా వ్యవహరించాలి.

# పాతికేళ్లుగా మారని ప్రకాశం స్టేడియం: బండి భాస్కర్, స్థానికుడు





**చర్చ,** ప్రకాశం స్టేడియంలో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, కోల్ ఇండియా స్థాయి క్రీడలు నిర్వహి స్తుంటారు. ఈ గ్రౌండ్కు వందేళ్ల చరిత్ర ఉంది. నేను పాతికేళ్లుగా ఈ గ్రౌండ్కు వస్తుంటాను. నేను వచ్చిన కొత్తలో ఎలా ఉందో... ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక అలాగే ఉంది. బాణాసంచా షాపులను ఏర్పాటుచేసి ఆ షాపుల చెత్తాచెదారాలను ఇలా వదిలి వేయడం సమంజసమేనా. అధికారులు తక్షణమే స్టేడియంను శుభ్రపరచాలి.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శ్రీనివాస కాలని కి వెళ్లే రోడ్ మరి అధ్వానంగా తయారై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి

**కొత్తగూడెం, 24 అక్టోబర్ చర్చ బ్యూరో**ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వాహనదారులు బేంబేలెత్తే పరిస్థితి ఏర్పడింది.అధికారులు, ప్రజాప్రతినిధుల ముందు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం.దీంతో విసుగు చెందిన ఒక యువకుడు ఇలా నడిరోడ్డుపైనే ప్లకార్డ్ పట్టుకొని తనదైన శైలిలో నిరసనను తెలియజేశాడు.చాలా సంవత్సరాలుగా ఈ రోడ్డు ఇలానే ఉందని, రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల వలన ఇటీవల కాలంలో చాలా ప్రమాదాలు జరిగాయని, అధికారులు ఇకనైనా మేల్కొని పూర్తిగా పాడయిపోయిన రోడ్డును శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మాణం చేపట్టి వాహనదారుల ప్రాణాలకు భరోసానివ్వాలని కోరాడు.



# స్నేక్ రెస్క్యూ చేయడం గొప్ప విషయం

**- ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్**

**- అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కొత్తగూడెం, అక్టోబర్ 24చర్చ బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉదయం ఓ సర్పం కనిపించడంతో సిబ్బంది, ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మున్సిపల్ కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు వెంటనే అక్కడకు చేరుకున్న సంతోష్ సురక్షితంగా పామును పట్టి బంధించాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సంతోష్ ను అభినందించి ప్రాణధార ట్రస్ట్ మరియు స్నేక్ రెస్క్యూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్నేక్ రెస్క్యూ రక్షణ పరికరాల కు అవసరమైన సహకారం తను అందిస్తానని అలాగే జిల్లా కేంద్రంలో స్నేక్ రెస్క్యూ ప్రదర్శన శాల ఏర్పాటు చేస్తే ప్రజలకు విషపూరిత, విష రహిత, అరుదైన సర్పాల పై అవగాహన కలుగుతుందని తెలిపారు. జువాలజీ విద్యార్థులకు, యువతకు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వారికి దీని పై శిక్షణ ఇవ్వాలని సంతోష్ కు సూచించారు. భద్రాద్రి జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావున జిల్లా వ్యాప్తంగా ఇట్టి సేవలు విస్తరింప చేయడం వల్ల సమస్య తగ్గుతుందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే భయం పోయి సర్పాలను చంపకుండా వారిని వారు కాపాడుకుంటారని దీనికోసం అవసరమైన పలు అంశాలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి (ఇఇఅ) అధికారులు ఆసుపత్రులను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లా లో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను రూపొందించమని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన భద్రతా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి, డిసిహెచ్ ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ డీ.ఈ. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**















**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను మరియు ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు మరియు శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విష్ణుమూర్తికి పలువురి సన్మానం









**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ఇటీవల గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన కొత్తగూడెంకు చెందిన సింగరేణి సెంట్రల్ వర్క్‌షాప్ డీఎల్ఆర్ కార్మికుడు, హరితదీక్ష సభ్యులు, కరాటే మాస్టర్ మాటూరి మహావిష్ణుమూర్తిని శుక్రవారం పలువురు సత్కరించారు. యోగా ట్రైనర్, కైరో ప్రాక్టర్ కొచ్చర్ల కమలారాణి, యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బాలు, సమాజ సేవకులు పురుషోత్తంలు విష్ణుమూర్తిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నైలో జరిగిన కరాటే మాస్టర్స్ ప్రదర్శనలో విష్ణుమూర్తి పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు కరాటే విద్యను నేర్చుకుని ఆత్మరక్షణతోపాటు శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన్‌కీబాత్, ప్రకృతి ప్రేమికులు మొక్కల రాజశేఖర్, సాయిరాం తేజ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి!







**చర్చ,సత్తుపల్లి :** పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థినిలు కొన్ని రోజులుగా వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా, నాసిరకం భోజనం వలన ఇబ్బంది పడుతూ, వసతి గృహంలో సరియైన బాత్రూమ్స్ లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వసతి గృహము వార్డన్ పలుసార్లు విద్యార్థునిలు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో విద్యార్థునులు విద్యార్థి సంఘాలతో వసతి గృహం లో బైఠాయించి ధర్నా నిర్వహించారు. తల్లిదండ్రులతో తమ యొక్క బాధలను చెప్పుకున్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దృష్టికి తీసుకువెళ్లి తమ పిల్లలు పడుతున్న బాధలను వివరించారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాఘమయి హుటాహుటిన టేకులపల్లి వసతి గృహానికి చేరుకొని మండల అధికారులను వెంటనే రమ్మని పిలిచారు. ఎమ్మెల్యే మట్ట రాగమయి ఆదేశాలతో పెనుబల్లి మండల విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి, పెనుబల్లి మండల రెవెన్యూ అధికారి, మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారి లుతో ఎమ్మెల్యే మట్ట రాగమయి వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో ఉన్నటువంటి వంటశాలను, నిత్యవసర సరుకులను, వాష్ రూమ్స్ ను, వండిన వంటను పరిశీలించారు. వసతి గృహములో సమస్యలపై నేరుగా బహిరంగంగా విద్యార్థులతో కలిసి గదిలో ఆడపిల్లల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఏర్పాట్లు, రోజువారి భోజనాలు, నాసిరకం కూరగాయలు, నిత్యవసర సరుకులు, నీటి సమస్య, వసతి గృహము వార్డెన్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టేకులపల్లి వసతిగృహము సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కీ ఫోన్ చేసి సమస్యలు పూర్తిగా తెలియజేశారు. టేకులపల్లి వసతిగృహము యొక్క సమస్యలు అధికారుల ద్వారా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మరల సమస్యలు గురికాకుండా చూడాలని లేకుంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే మట్ట రాగమయి టేకులపల్లి వసతి గృహానికి నేరుగా వచ్చి వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థినుల సమస్యలపై అధికారులతో మాట్లాడటంతో ఎమ్మెల్యే మట్ట రాగమయికి ప్రజలు, విద్యార్థునిల తల్లిదండ్రులు, కళాశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో అన్యాయానికి గురవుతున్న మైనారిటీలు

**- జూబ్లీహిల్స్ ప్రచారంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



**చర్చ, ఖమ్మం:** కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలతోపాటు మైనారిటీలు కూడా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, మంత్రిమండలిలో స్థానం కల్పించకుండా అవమానిస్తుండడం విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మహమూద్ అలీకి ముఖ్యమైన హోం మంత్రిత్వ శాఖనిచ్చి ఉపముఖ్యమంత్రిని చేశారని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ఎంపీ రవిచంద్ర కాలునొప్పితో బాధపడుతూ కూడా కృష్ణానగర్‌లో పలువురు ముస్లిం ప్రముఖులను కలిసి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం నాయకులతో మాట్లాడుతూ కేసీఆర్ గొప్ప లౌకిక వాది అని, అన్ని మత విశ్వాసాలను గౌరవించారని, శాంతిభద్రతలు విల్లసిల్లాయని వివరించారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతులను చేసేందుకు గాను 250కి పైగా ప్రత్యేక గురుకులాలను ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యనందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతునిచ్చి, కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మైనారిటీలను కోరారు. ఎంపీ వెంట పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, మర్రి రంగారావు, వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్, మీర్ రహత్ అలీ, గుండ్లపల్లి శేషగిరిరావు, పర్వతం సతీష్, పవన్ రెడ్డి, బస్వరాజు, జగపతి సాయి, శైలేష్, లఖన్ సింగ్, శివరాం ప్రసాద్, శివశంకర్, సునీల్ యాదవ్, మంజులారాణి ప్రసాద్ చౌదరి, వీ.జీ.హరి తదితరులు ఉన్నారు.

# భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న వెంచర్‌ను పరిశీలించిన కలెక్టర్

**-సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆదేశం**





**చర్చ, ఖమ్మం:** మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్‌ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్‌తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్అ ండ్‌బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగే షన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీ ల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డును తలపిస్తున్న ప్రకాశం స్టేడియం

**- ప్లాస్టిక్ కవర్లు, మందు సీసాలతో నిండిపోయిన ప్రాంగణం**
**- శుభ్రం చేయడంలో అలసత్వం వహిస్తున్న సింగరేణి**
**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు, వాకర్లు**













**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** నిత్యం క్రీడాకారులతో కళకళలాడే మైదానం కాస్తా చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, పగిలిన మందు సీసాలు, చెత్త చెదారంతో నిండిపోయి అధ్వాన్నంగా దర్శనమిస్తోంది. దీంతో స్టేడియంలో స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేసేందుకు వచ్చే క్రీడాకారుల తోపాటు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వచ్చే యువకులు, వద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అంతే కాకుండా గత రెండు రోజులుగా మధ్యాహ్నం పూట భారీ గాలులతో వర్షాలు కురవడం వల్ల చెత్త స్టేడియం మొత్తం కొట్టుకునివచ్చి మురికి కంపు కొడుతోంది. కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్రకాశం స్టేడియంలో దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సుమారు 39 స్టాళ్లు ఏర్పాటు చేయగా, పండుగ తరువాత షెడ్లు తీసివేసినప్పటికీ, విక్రయాల తరువాత వచ్చిన ఖాళీ ప్లాస్టిక్ కవర్లు, అట్ట డబ్బాలను సదరు షెడ్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసిన వారు తొలగించకపోవడంతో గ్రౌండ్ మొత్తం చెత్తతో నిండిపోయింది. అంతే కాకుండా బాణాసంచా విక్రయాలతోపాటు కొందరు మద్యం సేవించి ఆ ఖాళీ సీసాలను గ్రౌండ్‌లోనే వదిలేయడంతో ప్రమాదకరంగా మారాయి. కొన్ని సీసాలు పగిలిపోయి ఉండటం, వాటిపై చెత్త పేరుకుపోవడంతో క్రీడాకారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఖాళీ సీసాలను చూసి కొందరు ఇక్కడ టపాసులు అమ్మారా.. లేక మద్యం బాటిళ్లు విక్రయించారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**గ్రౌండ్ ను శుభ్రం చేయాల్సిన బాధ్యత ఎవరిది..?**

ప్రకాశం స్టేడియం నిర్వహణ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉండగా గ్రౌండ్‌లో స్టాళ్ల ఏర్పాటు కోసం సంబంధిత వ్యాపారస్తులు చలాన్లు కట్టారు. అయితే గ్రౌండ్‌ను శుభ్రం చేసే బాధ్యత తమది కాదు అని, మేము డబ్బులు చెల్లించి స్టాళ్ల ఏర్పాటు చేసుకున్నామని వ్యాపారస్తులు చెప్తున్నారు. సింగరేణి సంస్థ మాత్రం దీపావళి పండుగ వెళ్లి, షాపులు ఎత్తివేసి ఐదు రోజులు గడుస్తున్నా ఇంతవరకు శుభ్రం చేయడంలేదు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వచ్చే వారిపైకి చెత్త చెదారం గాలికి కొట్టుకువచ్చి అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఉదయం వేళలో క్రీడాకారులు ఆటలాడుకునేందుకు సైతం వీలు లేకుండా ఉందని ఆగ్రహంతో వెనుతిరుగుతున్నారు. సభలు, సమావేశాలు జరిగిన ప్రతీసారి ఇదే పరిస్థితి నెలకొంటున్నా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలున్నాయి. ప్రకాశం స్టేడియంను అభివద్ధి చేసే బాధ్యత సింగరేణి సంస్థపై ఉన్నప్పటికీ నిధులు వెచ్చించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. మరి ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి స్టేడియం గ్రౌండ్‌ను శుభ్రం చేయిస్తుందోలేదో చూడాలి మరి.

## స్టేడియంను శుభ్రపరచాలి

**: గుత్తుల సత్యబాబు, బాక్సింగ్ కోచ్**




ప్రకాశం స్టేడియంలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తక్షణమే తొలగించాలి. సభలు, సమావేశాలు, స్టాళ్లఏర్పాటు చేసిన ప్రతీసారి చెత్త వల్ల క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. మందుబాటిళ్లు పడేయడంతో అవి పగిలిపోయి క్రీడాకారులకు గుచ్చుకుని గాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్టాళ్లు, సభలు, సమావేశాలు జరిగినప్పుడు చెత్త వేయకుండా కఠినంగా వ్యవహరించాలి.

## పాతికేళ్లుగా మారని ప్రకాశం స్టేడియం: బండి భాస్కర్, స్థానికుడు



ప్రకాశం స్టేడియంలో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, కోల్ ఇండియా స్థాయి క్రీడలు నిర్వహిస్తుంటారు. ఈ గ్రౌండ్కు వందేళ్ల చరిత్ర ఉంది. నేను పాతికేళ్లుగా ఈ గ్రౌండ్కు వస్తుంటాను. నేను వచ్చిన కొత్తలో ఎలా ఉందో... ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక అలాగే ఉంది. బాణాసంచా షాపులను ఏర్పాటుచేసి ఆ షాపుల చెత్తాచెదారాలను ఇలా వదిలి వేయడం సమంజసమేనా. అధికారులు తక్షణమే స్టేడియంను శుభ్రపరచాలి.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం టెండర్ల ద్వారా రూ 117 కోట్ల ఆదాయం!



**కొత్తగూడెం క్రైమ్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరింది. జిల్లాలో 88 మద్యం దుకాణాల కోసం మొత్తం 3,922 దరఖాస్తులు రాగా 117.66 కోట్ల రూపాయల ఆదాయం వచ్చి చేరింది. ప్రతి సంవత్సరం లైసెన్స్ దుకాణాల టెండర్ ద్వారా రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది, అయితే ఈ ఏడాది కూడా తొలుత మందకోడిగా సాగిన టెండర్లు చివరి రెండు రోజుల్లో విస్తృతంగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. ఈ నెల 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో డ్రా తీసి లబ్ధిదారులకు షాపులు కేటాయించనున్నారు.

# దేవరకొండ డిపో నుండి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



**దేవరకొండ రూరల్, అక్టోబర్ 24 :** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవరకొండ డిపో నుండి ఆంధ్రప్రదే శ్‌లోని పంచారామాలైన అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట వంటి పుణ్య క్షేత్రాలకు డీలక్స్ బస్సులను నడుపుతున్నట్టు డిపో ఇన్‌చార్జి మేనేజర్ పడాల సైదులు తెలిపారు. ఆదివారం రాత్రి 8 గంటలకు ఈ బస్సులు దేవరకొండ డిపో నుండి బయల్దేరి వెళ్తాయన్నారు. పెద్దలకు రూ.2,200, పిల్లలకు రూ.1,400 చార్జీ వర్తిస్తాయని తెలిపారు. పవిత్ర మాసంలో ఈ సదవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# ఏపీ మంత్రి వర్గ ఉపసంఘం భేటీ పలు కీలక అంశాలపై చర్చ



**అమరావతి, అక్టోబరు 24 :** భూ సంస్కరణల శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ప్రధానంగా భూ సంస్కరణల గురించి మంత్రులు మాట్లాడారు. ఈ సమావేశానికి మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం పేదలు అందరికీ ఇళ్లకు సంబంధించిన విషయాలపై మంత్రి కొలుసు పార్ధసారథి నేతృత్వంలో మంత్రులు చర్చించారు. హౌసింగ్, రెవెన్యూ సంస్కరణలపై చర్చించాం: మంత్రి అనగాని సత్య ప్రసాద్మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో పేదలకు ఇళ్లు ఇవ్వడానికి గల హౌసింగ్, రెవెన్యూ సంస్కరణల జీవోఎంలపై చర్చించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. సర్వీస్ ఇనామ్ భూముల విషయంలో కమిటీలు వేసి మంచి పాలసీ తీసుకురావాలనే నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల హౌసింగ్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జూన్ చివరిలోగా టిడ్కో ఇళ్లు పూర్తి: మంత్రి నారాయటిడ్కో కింద 7 లక్షల ఇళ్లు గ్రౌండ్ చేస్తే గత జగన్ ప్రభుత్వం వాటిని 2.5 లక్షలకు తగ్గించిందని మంత్రి నారాయణ తెలిపారు. జూన్ చివరిలోగా టిడ్కో ఇళ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు.

# మద్యం కుంభకోణం కేసులో నిందితులకు దక్కని ఊరట



**విజయవాడ, అక్టోబర్ 24:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభ కోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఏడుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌లను ఏసీబీ న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం నిందితులు రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, భూనేటి చాణిక్య, చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉండగా.. బాలాజీ కుమార్ యాదవ్ , నవీన్‌లు గుంటూరు సబ్ జైలులో ఉన్నారు. ఏడుగురు నిందితులు కూడా తమకు బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కోర్టులో విచారణ జరిగింది. దీనికి సంబంధించి ఇరు వర్గాల న్యాయవాదులు ఇటీవల కోర్టులో వాదనలు వినిపించారు. వాదనల అనంతరం అందరి బెయిల్ పిటిషన్‌లు డిస్మిస్ చేస్తూ ఏబీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# మేయర్ దంపతుల హత్య కేసులో విచారణ పూర్తి కోర్టు సంచలన నిర్ణయం



**చిత్తూరు, అక్టోబర్ 24:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్తూరు నగర మేయర్ దంపతుల హత్య కేసులో ఐదుగురు ప్రధాన ముద్దాయిలపై నేరం రుజువు అయిందని ప్రత్యేక మహిళా కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణను ప్రత్యేక మహిళా కోర్టు శుక్రవారం పూర్తి చేసింది. ఈ కేసులో దోషులకు అక్టోబర్ 27వ తేదీన శిక్షలు ఖరారు చేస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోవాలని చిత్తూరు వన్ టౌన్ పోలీసులను ప్రత్యేక మహిళా కోర్టు ఆదేశించింది. 2015, నవంబర్ 15వ తేదీన చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ అనురాధపై కొంత మంది విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఈ కాల్పు శబ్దం విని కార్యాలయంలోకి ఆమె భర్త, మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కఠారి మోహన్ .. మేయర్ ఛాంబర్‌లోకి వచ్చారు. ఇంతలో దుండగులు ఆయనపై ఆయుధాలతో దాడి చేశారు. ఆయన పరిగెత్తారు. ఆ క్రమంలో దుండగులు కత్తులతో ఆయనపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో మోహన్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ని తమిళనాడులోని వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు. దీంతో మేయర్ అనురాధ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో మేయర్ అనురాధ భర్త మోహన్ మేనల్లుడు చింటూ ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడని తేల్చారు. అతడితోపాటు మరో 23 మంది నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈ హత్య కేసులో దాదాపు 122 మంది సాక్షులను విచారించి.. నిందితులను కోర్టు గుర్తించింది. మరోవైపు ఈ కేసులో తుది తీర్పు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి అంవాఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చిత్తూరు నగరంతోపాటు కోర్టు పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

# తీవ్ర విషాదం ఒకే కుటుంబంలో నలుగురు



**కర్నూలు:** కల్లూరు మండలం చిన్నటేకూరులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం పలువురు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి. కావేరి ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరు దగ్గర బైకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. ఆ వెంటనే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉండగా.. 20 మంది ప్రయాణికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మరి కొంత మంది ప్రయాణికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బస్సు అద్దాలు పగలగొట్టి ప్రమాదం నుండి బయటపడ్డారు. అయితే, ఈ మృతుల్లో నెల్లూరు జిల్లాకు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవదహనం కావడం అందరినీ కలచివేస్తోంది. గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి బెంగళూరులో స్థిరపడ్డారు. ఇటీవల, రమేష్ తన కుటుంబంతో హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం వారిని బలి తీసుకుంది. మొత్తం ఫ్యామిలీ మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# బస్సు ప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ



**కర్నూలు, అక్టోబర్ 24:** ఏపీలో విషాద ఘటన చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరం చేసింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందజేయాలని ఏపీ సీఎం చంద్రబాబుఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. బస్సు ప్రమాద ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత వివరాలు వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో 17 మంది పెద్ద వాళ్లు %ో% ఇద్దరు చిన్నపిల్లలు చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారిలో ఆరుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు ఉన్నారని తెలిపారు. మొత్తం 39 మంది ప్రయాణికులు ఉన్నారని.. అరంఘర్ చౌరస్తాలో ఇద్దరు బస్సు ఎక్కి తర్వాత ఒకరు దిగిపోయినట్లు చెప్పారు. ఘటన జరిగిన వెంటనే పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారని తెలిపారు. ప్రస్తుతం బస్సు డ్రైవర్ పోలీసుల కస్టడీలో ఉన్నారని.. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. బాడీలు గుర్తు పట్టలేని విధంగా ఉన్నాయన్నారు. పది బృందాలు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాయని తెలిపారు. అన్ని కోణాల్లో బస్సు ప్రమాద ఘటనను విచారిస్తున్నామని చెప్పారు. బస్సు ప్రమాదంపై హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నివేదిక సమర్పిస్తామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కాగా.. ఈ ప్రమాదం నుంచి బయటపడి కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందనే విషయంపై క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు మంత్రి. బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన వారిలో ఆరుగురు డిశ్చార్జ్ అవగా.. మరో ఐదుగురికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# బాలయ్య పేరు ఎత్తే అర్హత నీకుందా



**నెల్లూరు, అక్టోబర్ 24:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుంది జగన్ తీరు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. తాగి అసెంబ్లీకి వచ్చారని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను విమర్శలు చేశాడు సైకో జగన్ అంటూ మండిపడ్డారు. దీన్ని బట్టి జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని అర్థం అవుతోందన్నారు. బాలకృష్ణ అభిమానిని అని గతంలో చెప్పిన జగన్.. ఇప్పుడు రాజకీయాల్లో నిలబడలేక ఇటువంటి అబద్ధపు విమర్శలు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. చంద్రబాబును ఎదుర్కోలేక, అభివృద్ధి పనులు చూసి ఓర్చుకోలేక.. బాలకృష్ణను తాగుబోతు అని విమర్శలు చేశారని మండిపడ్డారు. బ్రాండ్ ఇమేజ్ ఉన్న నాయకుడు బాలయ్య అని.. బాలకృష్ణ పేరు ఎత్తే అర్హత జగన్‌కు లేదన్నారు. అవినీతి మచ్చలేని నాయకుడు బాలకృష్ణ అని పేర్కొన్నారు. వేలాది మంది పేద ప్రజలకు జగన్ బ్రాండ్ మందు తాగించారని ఆరోపించారు. పేదల కుటుంబాల్లో చీకట్లు నింపారని. ఆ డబ్బు ఏమి చేసుకుంటారం టూ జగన్‌ను ప్రశ్నిం చారు. అమెరికా తరువాత భారత దేశానికి వచ్చిన గూగుల్ సంస్థ ను కూడా విమర్శిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదన్నారు. సైకోలా జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు కలిసి రాష్ట్రంలో అధికారం చెలాయించారని విమర్శించారు. దాచుకోవడం, దోచుకోవడం, తినుకోవడమే జగన్ పాలన తీరన్నారు. జగన్ మానసిక తీరు బాగోలేదనిచైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# బాలకృష్ణపై జగన్ వ్యాఖ్యలు సరికాదు



అమరావతి, అక్టోంబరు24: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి కొలుసు పార్ధసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్ధసారథి స్పందించారు. జగన్ మోహన్ రెడ్డి ఏపీ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని సూచించారు. బాలకృష్ణ గురించి అభ్యతరకరంగా జగన్ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు మంత్రి కొలుసు పార్ధసారథి. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ..డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు. జగన్ హయాంలో ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని నిలదీశారు. (శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వం పేదలకి సెంటు భూమి ఇచ్చిందని.. కానీ అవి నివాస యోగ్యానికి పనికి రానివని మంత్రి పార్ధ సారథి ఫైర్ అయ్యారు. లే అవుట్లు ప్రారంభం కాని చోట వాటిని రద్దు చేసి 2, 3 సెంట్లని తమ ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఇంకా నిర్మాణం పూర్తి చేసుకొని చోట ఉన్నవారికి 2,3 సెంట్లు కేటాయించాలని నిర్ణయించామని వివరించారు. ఈ ప్రక్రియని మరోసారి ముందుకు తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే విషయంపై కూడా చర్చించామని అన్నారు. ఈ విషయంలో నెలకొన్న సమస్యలని అధిగమించి ముందుకెళ్తామని మంత్రి పార్ధ సారథి పేర్కొన్నారు.

# బస్సులో అస్థిపంజరాలు మాత్రమే మిగిలాయి



**అమరావతి, అక్టోబర్ 24:** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 20 మంది సజీవ దహనమైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఇవాళ తెల్లవారుజామున బైకును ఢీ కొట్టి అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బస్సు ఎక్కడికక్కడ పూర్తిగా కాలిపోయింది. భగ్గున చెలరేగిన మంటలు క్షణాల్లో వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన మహిళ హైమారెడ్డి.. ఆ దృశ్యాన్ని వివరిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. 'కళ్ళముందు చూస్తుండగానే బస్సు అంటుకొని దగ్ధం అయింది. ప్రయాణికులు బస్సులోనే సజీవదహనమయ్యారు. శరీరం మొత్తం కాలిపోయి కేవలం అస్థిపంజరాలు మాత్రమే మిగిలాయి. నేను కార్ లో ఉన్న నా ఫోన్ తెచ్చుకొని పోలీసులకు కాల్ చేద్దామనేలోపే ఈ ఘటన చూసి నిర్ఘాంతపోయాను. భారీ వర్షం పడుతుండగా.. వేరే వాళ్ళను ఫోన్ అడుగుదామని అనుకుంటే భారీ వర్షం పడుతుంది' అని ఆ దృశ్యాలను వివరిస్తూ కంటిపర్యంతమయ్యారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఇవాళ(శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ అగ్నిప్రమాదంలో బస్సులోనే పలువురు సజీవదహనం అయ్యారు. హైదరాబాద్ నుంచి వెళ్తున్న బస్సు ఓ బైక్‌ను ఢీకొట్టింది. తర్వాత ఆ బైకు బస్సు కిందికి వెళ్లి డీజిల్ ట్యాంకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బస్సు అంతా మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. మంటలు చెలరేగడంతో 12 మంది ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కర్నూలు బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు . నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపల్లికి చెందిన గోళ్ల రమేశ్ (35), భార్య అనూష (32), కుమారుడు యశ్వంత్(8), కూతురు మన్విత(6) సజీవ దహహం అయ్యారు. బెంగళూరులో రమేష్ కుటుంబం స్థిరపడింది. హైదరాబాద్ వెళ్లి బెంగళూరు వస్తుండగా ప్రమాదంలో వీరు మృతి చేశారు. మృతుల, బాధితుల కుటుంబాల్లో ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో 19 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తైనట్లు ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేనంత కాలిపోయాయని వెల్లారు. తీవ్రంగా కలిచివేస్తున్న ఈ ఘటనపై 16 ఫోరెన్సిక్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సులో ఉన్న 27 మంది ప్రమాదం నుంచి బయటపడ్డారని వెల్లడించారు. ప్రమాదంలో మరణించిన వారిలో ఏపీకి చెందిన ఆరుగురు, తెలంగాణకు చెందిన ఆరుగురు, తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటకకు చెందిన ఇద్దరు, ఒడిశాలో ఒకరు, బిహార్ కలో ఒకరు, ఒక అన్‌ఐడెంటిఫైడ్ బాడీ ఉందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నామని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఇప్పటికే కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే కమిటీ కూడా వేస్తామని చెప్పారు.

# కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై కేసు నమోదు



**కర్నూలు:** కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రమేశ్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు ఉల్లిందకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇక ప్రమాద సమయంలో బస్సు నడిపిన ప్రధాన డ్రైవర్‌ను పల్నాడు జిల్లా కారంపూడిలోని ఒప్పిచర్ల వ్యక్తిగా గుర్తించారు. 2004 నుంచి అతను డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. కాగా వేమూరి కావేరి ట్రావెల్స్‌లో అతను ఏడాదిన్నరగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలో ఘోర ప్రమాదానికి గురైంది. హైదరాబా ద్‌లో గురువారం రాత్రి 10.30 గంటలకు ప్రారంభమైన బస్సు శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరుకు చేరుకున్నది. ఈ క్రమంలో ఓ బైకును ట్రావెల్స్ బస్సు ఢీకొన్నది. అనంతరం 300 మీటర్ల వరకు బైక్‌ను లాక్కొని వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా.. బెంగళూరు వెళ్తున్న బస్సు టూవీలర్‌ను ఢీకొట్టిడంతో ఈ ప్రమాదం జరిగిందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పొగను గమనించి స్థానికులు బస్సు అద్దాలు పగలగొట్టారు. కొంత మంది బయటపడ్డా, మరికొంత మంది రాలేకపోయారు. మంటలతో లోపల ఉన్న వారికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు ఎస్పీ. ఈ ఘటన గురించి తెలియగానే టీమ్ స్పాట్‌కు చేరింది. బస్సు ఎక్స్‌ట్రా డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నాం. డ్రైవర్‌ను కూడా పంపించాలని ట్రావెల్స్ యాజమాన్యానికి చెప్పామన్నారు ఎస్పీ. ప్రమాద తీవ్రత ఈస్థాయిలో ఉంటుందని డ్రైవర్లు అంచనా వేయలేకపోయారని పేర్కొన్నారు. బైక్ బస్సు కింది భాగంలో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యా యి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది. శివశంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కి చెందిన వ్యక్తి. శివశంకర్ మృతిచెందడని సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ కుటుంబ సభ్యులు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. క్రమంలో బస్సు మొత్తానికి మంటలు వ్యాపించడంతో క్షణాల్లోనే కాలి బూడిదైంది. అయితే బస్సులో ఉన్న ప్రయాణికుల్లో 19 మంది ఎమర్జెన్సీ డోర్ పగులగొట్టుకుని నుంచి బయటకు వచ్చారు. మిగిలినవారు కాలిబూడిదయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. వారిలో 11 మంది సజీవ దహనం అయ్యారు. మరణించిన 19 మంది మృతదేహాలను వెలికితీసిన అధికారులు.. అక్కడే పోస్టుమార్టం పూర్తి చేశారు. మృతదేహాల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు చేయనున్నారు.

శనివారం,
అక్టోబర్ 25, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక
8

## ఎన్డీయే సీఎం అభ్యర్థి నితీశ్ తొలి ప్రచార సభలో మోదీ




**పాట్నా:** జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) నేత నితీష్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి ఆయన ఆమోదం తెలిపారు. సమస్తీపుర్ జిల్లాలోని కర్పూరీ గ్రామం నుంచి మోదీ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారంనాడు ప్రారంభించారు.విపక్ష మహాఘట్‌బంధన్‌పై ప్రధాని విమర్శలు గుప్పిస్తూ, ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం ఏళ్ల తరబడి బిహార్‌ను లూటీ చేసిందని, ఇప్పుడు వీరంతా బెయిలుపై ఉన్నారని చెప్పారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ 'జన్‌నా యక్' కావాలనుకుంటున్నారని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆర్జేడీ–కాంగ్రెస్ చేతులు కలిపినా బిహార్ అభివృద్ధిని ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బిహార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయేకు ఎలాంటి సాయం చేయవద్దని ఆర్జేడీ బెదిరించిందని చెప్పారు. 'కోట్లాది రూపాయలు కుంభకోణం చేసిన ఇదే వ్యక్తులు బెయిలుపై ఉన్నారు. వీరు కర్పూరీ ఠాకూర్ పేరును కూడా చోరీ చేసుకోవాలనుకుంటున్నారు. ఈ తరహాలో కర్పూరి ఠాకూర్‌ను అవమానించడాన్ని బిహార్ ప్రజలు ఎన్నటికీ సహించరు' అని మోదీ అన్నారుఎన్డీయేకు తిరిగి పట్టంకట్టండిబిహార్‌లో ఎన్డీయేకి తిరిగి పట్టం కట్టాలని ప్రజలను ప్రధాని కోరారు. ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే వృద్ధి రేటు మరింత వేగవంతమవుతుందన్నారు. బిహార్ ప్రజలు 'జంగిల్ రాజ్'ను తిప్పికొడుతూనే సుపరిపాలనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఇంత వెలుతురు ఉంటే లైటు ఎందుకు?బిహార్ వెలిగిపోతుంటే లాంతర్ ఎందుకని ఆర్జేడీ లాంతరు గుర్తును ఉద్దేశించి మోదీ ప్రశ్నించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్స్ లైట్లు ఆన్ చేసుకోవాలన్నారు.. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు ప్రకటించనున్నారు.

## తమ కూటమిలోకి విజయ్ వస్తే స్వాగతిస్తాం



**చెన్నై:** తమ కూటమిలోకి 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత విజయ్ వస్తే ఘనంగా స్వాగతిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే నయినార్ నాగేంద్ర పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీపీ రాధాకృష్ణన్ ఈ నెల 28న కోవైలో పర్యటించి కొడిసియాలో నిర్వహించనున్న పారిశ్రా మికవేత్తల మహానాడులో పాల్గొననున్నారు. ఉపరాష్ట్రపతికి కోవై విమానాశ్రయంలో రాష్ట్ర బీజేపీ తరుపున నాగేంద్రన్ ఘన స్వాగతం పలుకనున్నారు.ఆయన పర్యటన ఏర్పాట్లను పరిశీలిం చేందుకు నయినార్ నాగేంద్రన్ గురువారం కోవై వెళ్లారు. ఈ సందర్భంగా విలేఖరులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. డెల్టాలో సుమారు 12లక్షల హెక్టార్ల భూములు నీటమునిగాయని, ఈ జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు వానలో తడిస్తున్నాయని, అయినా రాష్ట్రప్రభుత్వం దీనిపై స్పందించకపోవడ దారుణమన్నారు. ఈశాన్యాన్ని ఎదుర్కొనేందుకు వర్షానికి ముందే కేంద్రప్రభుత్వం తమిళనాడుప్రభుత్వానికి రూ.250కోట్లను విడుదల చేసిందని తెలిపారు.ధాన్యం కొనుగోలుపై శ్వేతపత్రం. ధాన్యం కొనుగోలుపై రాష్ట్రప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని నాగేంద్రన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తా లు నిల్వవుండటానికి కారణం కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి చక్రపాణి ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. 2025–26వ ఆర్థిక సంవత్సరంలో రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యంతో నాణ్యమైన బియ్యం కలిపేందుకు అవసరమైన మార్గదర్శకాలను కేంద్రప్రభుత్వం జూలై 28వ తేదీనే రాష్ట్ర పభుత్వానికి పంపించిందని, అయితే మంత్రి చక్రపాణి వాస్తవా లను మరుగుపరిచి రైతులను మభ్యపెట్టేందుకు కేంద్రప్ర భుత్వంపై బురద చల్లేలా వ్యాఖ్యానించారని ఆయన తెలిపారట

## మా సర్కార్‌లో మరికొందరు ఉపముఖ్యమంత్రులు ఉంటారు



**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ మహాగఠ్‌బంధన్ ముఖ్య మంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం వస్తే, మంత్రివర్గంలో ఒకరు కంటే ఎక్కువ మంది ఉప ముఖ్యమంత్రులు ఉంటారని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లోనే దీని గురించి పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన మీడియాకు తెలిపారు. అంతేకాదు, నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంపై బిహార్ ప్రజలు కోపంతో, అసంతృప్తితో ఉన్నారని, అందుకే వారు మార్పు కోరుకుంటున్నారని తేజస్వి యాదవ్ అన్నారు.ఇప్పటికే ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్‌ను మహాగ ఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, కూటమిలోని వికాశ్‌షీల్ ఇన్సాన్‌పార్టీ (వీఐపీ ) చీఫ్ ముకేశ్ సహానీని కూటమి తరఫున ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే డిప్యూటీ సీఎంలు సహానీతో పాటు మరికొందరు ఉంటారని తేజస్వి చెప్పడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది ."నీతీశ్ కుమార్ ప్రభుత్వం గత 20 ఏళ్లుగా బిహార్ ప్రజలను దోపిడీ చేస్తోంది. అందుకే బిహార్ ప్రజలు మార్పు కోరుకు ంటున్నారు. వారు ఎన్?డీఏ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు."– తేజస్వి యాదవ్, ఆర్‌జేడీ నేత, మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిమోదీ అవుట్‌సైడర్‌బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తేజస్వి యాదవ్ శుక్రవారం? సహర్సాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రధాని మోదీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు."ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్?లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకుని, బిహార్?లో విజయం సాధించాలని కోరుకుంటున్నారు. కానీ ఇది జరగదు. మేముం బిహారీలం. మేము 'బహారీ' (బయటి వ్యక్తుల)లకు భయపడం. బిహార్?ను బయటి వ్యక్తులు కాదు, సొంత ప్రజలే పాలించాలి."– తేజస్వి యాదవ్, ఆర్‌జేడీ నేత, మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిబిహార్ ఎన్నికలకు ఇంకా రెండు వారాల సమయం ఉంది. ఇలాంటి కీలక సమయంలో మహాగఠ్?బంధన్ కూటమి తరఫున సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థులను ప్రకటించడం గమనార్హం. అంటే దీని ద్వారా మిగిలిన ఈకొద్ది సమయంలోనైనా తాము అంతా ఐక్యంగా ఉన్నట్లు చెప్పడానికి, ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి ఎంత వెసులుబాటు కలిగిందని చెప్పవచ్చు.తప్పని పరిస్థితుల్లో!ప్రస్తుతం తేజస్వీ యాదవ్ బిహార్? ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో ఉపముఖ్యమ మంత్రిగా ఆయన పని చేశారు. మహాగఠ్‌బంధన్‌లో విభేదాల నేపథ్యంలో కొన్ని స్థానాల్లో ఆర్?జేడీ, కాంగ్రెస్ పరస్పరం పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయగా, ఆర్?జేడీ 143 మంది అభ్యర్థులను ప్రకటించింది.ఇంతకు ముందు తేజస్వి, రాహుల్ బిహార్?లో సంయుక్తంగా ఓటర్ అధికార్ యాత్ర నిర్వహించారు. కానీ ఆ సమయంలో రాహుల్?గానీ, కాంగ్రెస్ కానీ తేజస్వి యాదవ్?ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎక్కడా చెప్పలేదు. కానీ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. దీనితో తనను సీఎం అభ్యర్థిగా గుర్తించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తేజస్వి యాదవ్ ఎప్పటిలానే రఘోపూర్? అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. కాగా, బిహార్?లో రెండు దశల్లో నవంబర్? 6, 11 తేదీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫలితాలు నవంబర్ 14న ప్రకటించనున్నారు.

## ఆర్థర్ రోడ్ జైలుకు ఆర్థిక మోసగాడు మెహుల్ చోక్సీ



**ముంబయి:** పరారీలో ఉన్న ఆర్థిక మోసగాడు, రూ.13,850 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ నిందితుడు 66 ఏళ్ల మెహుల్ చోక్సీపై పెద్ద అప్‌డేట్ వచ్చింది. త్వరలో బెల్జియం నుంచి భారత్‌కు ఆయ న్ను తీసుకురాగానే ఎక్కడ విచారిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది. ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులో ఆయన్ను ఉంచుతారని తెలిసింది. ఆ జైలులోని వసతులు, సౌకర్యాలకు సంబంధించిన ఫొటోలను ఇప్పటికే బెల్జియంలోని యాంట్‌వెర్ప్ నగర కోర్టుకు భారత్ సమర్పించినట్లు సమాచారం. పూర్తి భద్రత నడుమ, మానవ హక్కులకు భంగం కలగని రీతిలో చోక్సీని విచారిస్తామని కోర్టుకు భారత సర్కారు తెలిపింది. బెల్జియం కోర్టుకు భారత ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం మెహుల్ చోక్సీని ముంబయి ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నంబర్ 12లో ఉంచుతారు. ఈ జైలులోని ఏ జనరల్ బ్యారక్‌లోనూ ఆయన్ను ఉంచరు. బ్యారక్ నంబర్ 12లో మంచి వెంటిలేషన్ ఉంటుంది. ఆ బ్యారక్‌కు పూర్తి భద్రతను కల్పించి, నిత్యం మానిటరింగ్ చేస్తారు. ఈ బ్యారక్‌లో 2 సెల్స్, ఒక టాయిలెట్ ఉన్నాయి.గతవారమే భారత్‌కు లైన్ క్లియర్‌మెహుల్ చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రతిపాదనకు బెల్జియంలోని యాంట్‌వెర్ప్ నగర కోర్టు గత శుక్రవారమే(అక్టోబరు 17న) ఆమోదముద్ర వేసింది. భారత్‌పై మెహుల్ చోక్సీ చేసిన కిడ్నాప్ అభియోగాలను సైతం కోర్టు తోసిపుచ్చింది. యాంట్‌వెర్ప్ నగర కోర్టు ఆదేశాలపై బెల్జియం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు చోక్సీకి ఈనెల 31 వరకు అవకాశం ఉంది. అప్పటిలోగా ఏం జరుగుతుంది? చోక్సీ ఏం చేస్తాడు? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.భారత్ నుంచి పరారై విదేశాల్లో ఉంటున్న ఆర్థిక మోసగాడు మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలంటూ 2018లో ఇంటర్ పోల్‌కు సీబీఐ రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది. ఆ సమయంలో ఇంటర్ పోల్‌లో చోక్సీ ఓ పిటిషన్ దాఖలు చేశాడు. భారత జైళ్లు అధ్వానంగా ఉంటాయని, అక్కడ మానవ హక్కుల అమలు సరిగ్గా జరగదని అందులో ఆరోపించాడు. ఒకవేళ మెహుల్ చోక్సీని తమకు అప్పగిస్తే, జైలులో ఏకాంతంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్ల నడుమ అతడిని ఉంచుతామని ఇంటర్ పోల్‌కు భారత్ హామీ ఇచ్చింది. చోక్సీ హక్కులకు భంగం కలగకుండా దర్యాప్తు చేస్తామని భరోసా ఇచ్చింది.'భారత్ నుంచి ఆంటిగ్వాకు చోక్సీ పరార్'మెహుల్ చోక్సీ 2018 జనవరి 2న భారత్ నుంచి పారిపోయాడు. తొలుత అతడు ఆంటిగ్వా అండ్ బార్బుడా దేశంలో ఆశ్రయం పొందాడు. అక్కడ ఉండగా 2021 మే నెలలో హనీట్రాపింగ్ ద్వారా భారత ఏజెంట్లు తనను కిడ్నాప్ చేసి బలవంతంగా డొమినికా దేశానికి తరలించారని మెహుల్ చోక్సీ ఆరోపించారు. వాస్తవానికి ఆయనే ఆంటిగ్వా నుంచి డొమినికాకు పారిపోయినట్లు సమాచారం. 'డొమినికాలో 51 రోజులు జైలులో'అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించారనే అభియోగాలతో డొమినికా పోలీసులు 2021 మే 23న చోక్సీని అరెస్టు చేశారు. 51 రోజుల పాటు డొమినికా దేశ జైలులో ఆయన ఉన్నాడు. అనంతరం వైద్య చికిత్సలు చేయించు కోవాల్సి ఉందంటూ ఆంటిగ్వాకు చోక్సీ తిరిగి వెళ్లారు. ఆ తర్వాత ఆయనపై ఉన్న కేసును డొమినికా దేశ కోర్టు కొట్టివేసింది. 2022 జూన్‌లో కిడ్నాప్ ఆరోపణలతో భారత ప్రభుత్వం, భారత ఏజెంట్లపై ఆంటిగ్వాలో మెహుల్ చోక్సీ కేసులు పెట్టారు. ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని భారత సర్కారు అప్పట్లోనే అక్కడి కోర్టుకు వివరణ ఇచ్చింది.

## పాక్–అఫ్ఘాన్ బార్డర్ క్లోజ్ ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు



**పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ :** మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ రెండు దేశాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఘర్షణల నేపధ ్యంలో అక్టోబర్ 11 నుంచి ఇరుదేశాల సరిహద్దులను మూసి వేసిన విషయం తెలిసిందే. దీంతో రవాణా ఆగిపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.రెండు దేశాల్లో పండ్లు, కూరగాయలు, ఖనిజాలు, ఔషధాలు, గోధు మలు, బియ్యం, చక్కెర, మీట్, పాల ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. ఘర్షణల తర్వాత పాకిస్థాన్‌లో టమాటా ధరలు దాదాపు ఐదు రెట్లు పెరిగాయి. ప్రస్తుతం కిలో టమాటా ధర () 700 పాకిస్థానీ రూపాయలు ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. అఫ్ఘాన్ నుంచి అధికంగా దిగుమతి చేసుకునే ఆపిల్ ధరలు కూడా భారీగా పెరిగినట్లు సమాచారం.పాక్– అఫ్ఘాన్ మధ్య ఏటా 2.3 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని.. ఘర్షణల నేపథ్యంలో సరిహద్దుల్లో రవాణా, వాణిజ్యం ఆగిపోయిందని కాబూల్‌లోని పాక్–అఫ్ఘాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధిపతి ఖాన్ జాన్ అలోకోజాయ్ తెలిపారు. అఫ్ఘాన్ నుంచి పాక్‌కు సరఫరా చేసే దాదాపు 5 కంటైనర్ల కూరగాయలు పాడైనట్లు చెప్పారు. సరిహద్దుకు ఇరువైపులా దాదాపు 5వేల కంటైనర్లు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. దీనివల్ల రోజుకు ఇరువైపులా దాదాపు 1 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8 కోట్లు) నష్టం వాటిల్లుతుందన్నారు.

## ప్రతిపక్ష నేత అశోక్ సంచలన కామెంట్స్ ఢిల్లీలోని ఇటలీ టెంపుల్ చుట్టూ



**బెంగళూరు:** రాష్ట్రంలో ఎంతోమంది కొలిచే చాముండేశ్వరి, మారెమ్మ ఆలయాలు కాంగ్రెస్ వారికి ఇష్టం కావని, ఢిల్లీలోని ఇటలీ టెంపుల్ చుట్టూ ప్రదక్షిణ చేసి కప్పం కడితేనే డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని ప్రతిపక్షనేత అశోక్ వ్యాఖ్యానించారు. దావణగెరెలో ఆయన గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డీకే శివకుమార్ దారితప్పిన బిడ్డలా ప్రవర్తిస్తున్నారని బెంగళూరు రోడ్లలో గుంతలు పూడ్చడం మాని టెంపుల్‌రన్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పెద్ద దేవాలయానికి వెళ్ళకుండా సీఎం కాలేరన్నారు.నవంబర్ క్రాంతి గురించి తన వాఖ్యలతో కాంగ్రెస్?లో అల్లకల్లోలం అయ్యిందంటూనే సిద్దరామయ్య సంధ్యా కాలం గురించి కుమారుడు యతీంద్రనే బహిరంగం చేశారన్నారు. బీహార్ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన టార్గెట్‌ను తెలిపేందుకే మంత్రులకు సీఎం విందు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా విఫలం చెందిందన్నారు. కాగా యతీంద్ర సిద్దరామయ్య వ్యాఖ్యలపై రామనగర్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుసేన్ మాట్లాడుతూ యతీంద్రకు ఇంకా మాట్లాడటం రాదని ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందన్నారు.

## ఎస్సై వేధింపులు అరచేతిలో సూసైడ్ నోట్ రాసి మహిళా డాక్టర్ ఆత్మహత్య



**మహారాష్ట్ర అక్టోబర్ 24:** పోలీస్ అధికారి వేధింపులు తట్టుకోలేక మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మహారాష్ట్రలో జరిగింది. తన చావుకు పోలీస్ అధికారి, ఎస్ఐ గోపాల్ బద్నే కారణమంటూ మహిళా డాక్టర్ సూసైడ్ నోట్ రాసి మరీ చనిపోయింది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని ఫల్టాన్ లో ఒక హెూటల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తనను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేశారంటూ లేఖలో వెల్లడించారు. గత నాలుగు నెలల్లో ఐదు సార్లు తనపై అత్యాచారం చేసినట్లు తెలిపింది. తనపై జరుగుతున్న లైంగిక వేధింపుల గురించి స్థానిక డీఎస్పీకి సదరు మహిళా డాక్టర్ గతంలోనే లేఖ రాసింది.ఈ ఘటనపై పోలీస్ అధికారి ఎస్ఐ గోపాల్ బద్నేతో పాటు మరో అధికారి పాత్ర ఉన్నట్లు పోలీసులు తెలుస్తోంది. అటు ఎస్ఐపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు విధించింది. పోలీస్ అధికారే ఇలాంటి ఘటనలు చేస్తున్నారన్న ఈ అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. దీంతో అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

## తమిళనాడులోనూ 'సర్' హైకోర్టుకు తెలిపిన ఈసీ




**బీహార్ :** బీహార్ లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసి ందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండిం చింది.అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది. అంతేకాదు, దశలవారీగా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ) చేపట్టనున్నట్లు ఇటీవలే ఈసీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే తమిళనాడు లోనూ 'సర్' నిర్వహించనున్నట్లు ఈసీ తాజాగా తెలిపింది. ఒక వారం రోజుల్లో రాష్ట్రంలో ఇది ప్రారంభం అవుతుందని శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలిపింది.అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇటీవలే తెలిపారు.

## భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం



**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ అడుగుజాడల్లోనే ఆఫ్ఘనిస్తాన్ నడుస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి కునార్/కాబుల్ నది నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. సుప్రీం నేత మౌలావి హిబాతుల్లా అకుండజాద ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. జలశాఖ మంత్రి ముల్లా అబ్దుల్ లతిఫ్ మన్సూర్ ఎక్స్‌లో రియాక్ట్ అయ్యారు. స్వంత జాలలను నియంత్రించుకునే హక్కు ఆఫ్ఘన్లకు ఉందన్నారు. స్వదేశీ కంపెనీలే ఆ నది సమీపంలో నిర్మాణాలు చేపడుతాయన్నారుపాక్, ఆఫ్ఘన్ మధ్య ఉన్న దురాండ్ సరిహద్దుల్లో ప్రతి రోజు హింస చోటుచేసుంటకున్నది. ఆ బోర్డర్ సుమారు 2600 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్ర సంస్థకు ఆఫ్ఘన్ మద్దతు ఇస్తున్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. అయితే ఘర్షణల నేపథ్యంలో తాలిబన్ కీలక నిర్ణయం తీసుకున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎలాగైతే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారు. ఆ తరహాలోనే ఆఫ్ఘనిస్థాన్ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది.పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్కా ప్రావిన్సులో ఉన్న చిత్రాల్ జిల్లాలోని హిందూ కుష్ పర్వత శ్రేణుల నుంచి కునార్ నది ప్రవహిస్తుంది. ఆ నది తొలుత దక్షిణ దిక్కుకు ప్రయాణిస్తుంది. కునార్, నాన్‌ఘర్ ప్రావిన్సు మీదుగా ప్రవహిస్తూ కాబూల్ నదిలో కలుస్తుంది. ఆ రెండు నదులకు తోడుగా పీచ్ నది కలుస్తుంది. ఇక ఆ మూడు నదులు కలిసి పాకిస్థాన్‌లో తూర్పు దిశగా ప్రవహిస్తాయి. పంజాబ్ ప్రావిన్సులోని అట్టాక్ సిటీలో సిందూ నదిలో అది కలుస్తుంది. ఖైబర్ ఫక్తున్కా ప్రాంతంలో కాబుల్ నది కీలకమైంది. వ్యవసాయం, తాగు నీరు, విద్యుత్తు శక్తి జనరేషన్‌కు ఆ నీటినే వాడుతుంటారు. అయితే పాక్‌లోకి ప్రవేశించే ప్రాంతంలో ఆ నదిపై డ్యామ్‌లు నిర్మించాలని తాలిబన్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?




బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్ల పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తొంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలిస్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు.

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

**ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు**


**భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్**



**న్యూఢిల్లీ,అక్టోబర్24:**ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

# మన మహిళల వద్ద 24 నుంచి 25వేల టన్నుల బంగారం

**● నెటిజన్ పోస్ట్‌పై స్పందించిన ఆనంద్ మహీంద్రా**



**న్యూఢిల్లీ,అక్టోబర్24:**కొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓ నెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో పాటు ఆలోచింపజేసేలా ఉండే సందేశాలను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజాగా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకున్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్లడించారు. ఓ నెటిజన్ వేసిన అంచనాకు సంబంధించి ఆనంద్ మహీంద్రా స్పందించారు. 'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. 1962లో చైనాతో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన పుత్తడిని సేకరించారు. ఒక్క పంజాబ్ నుంచే 252 కిలోల బంగారం విరాళంగా అందిందట. అప్పుడు నా వయసు ఏడు సంవత్సరాలు. ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని ప్రభుత్వ ట్రక్కులు ముంబయి వీధుల్లో తిరుగుతున్నాయి. అప్పుడు నేను మా అమ్మతో కలిసి బయటే నిలబడి ఉన్నాను. ఆ పిలుపు విన్న నా తల్లి బంగారు గాజులు, హారాలను ఒక గుడ్డలో చుట్టి ట్రక్కులోని వాలంటీర్లకు అందించింది. ఎంతో నిశ్శబ్దంగా తనకు ఉన్నంతలో దాతృత్వాన్ని చాటుకుంది. ఆ దృశ్యం నా మనసులో అలా ముద్రించుకుపోయింది. ఆ స్థాయిలో స్వచ్ఛంద ఉదారతను చాటుకునే సందర్భం మరొకటి ఉంటుందా..? అని అప్పుడప్పుడు ఆశ్చర్యం వేస్తుంటుంది. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధానపరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణ అని మహీంద్రా వెల్లడించారు.

ఈ విరాళాలు దేశభక్తిని చాటుకున్న సందర్భం మాత్రమే కాదని దేశ ప్రజల ఐక్యత, విశ్వాసానికి చిహ్నమని రాసుకొచ్చారు. ఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆ నిల్వల మొత్తం 880 మెట్రిక్ టన్నులు దాటేసింది. గత నెల 26వ తేదీ నాటికి ఈ బంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే.

# నేడే నాగుల చవితి పర్వదినం

**● పుట్టలో పాలు పోయడం ఆచారం**



హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్టాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వ రుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపో తాయని నమ్మకం.



# చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

**వరాహ ద్వాదశి**

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం. మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడ కోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదుర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవం తుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగామహా విష్ణువు అవత రించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**

శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త



హరేకృష్ణ ఉద్యమ సంస్థా పకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ"సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భార రహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారి పోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## శనిదేవుడు మోసుకొస్తున్న లక్ష్మీ యోగం..ఈ రాశుల వారి జతకాలు మారిపోయినట్టే..!

భారతీయ జ్యోతిషశాస్త్రంలో శనిని ఒక ముఖ్యమైన గ్రహంగా పరిగణిస్తారు. దీనిని కర్మ కారకుడిగా, న్యాయానికి అధిపతిగా భావిస్తారు. శని వ్యక్తి యొక్క కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు అని నమ్ముతారు. శని అనుగ్రహం ఉంటే, వ్యక్తికి కష్టపడే తత్వం, నిబద్ధత, మరియు ఓర్పు వంటి లక్షణాలు లభిస్తాయి. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు మరియు సమాజంలో గౌరవం పొందుతారు. శని దోషం ఉంటే, వ్యక్తి అనేక సమస్య



లను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, మరియు ఉద్యోగంలో ఒత్తిడి వంటివి కలుగుతాయి. శనిదేవుని అనుగ్రహం ప్రధానం గా కొన్ని రాశుల వారి మీద చూపించనుంది. ఆ రాశులను ఓసారి పరిశీలిస్తే శని దేవుడికి అత్యంత ఇష్టమైన రాశులలో కుంభ రాశి కూడా ఒకటి. కుంభ రాశి వారికి శనిదేవుని అనుగ్రహం పుష్కలంగా ఉంటుంది. ఈ రాశి వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశి వారు సాధారణంగా యాక్టివ్‌గా ఉంటారు. సమాజంలోమంచి పేరు గౌరవం పొందుతారు. పని ప్రదేశంలో ప్రశంసలు అందుతారు.

# స్థిరమైన బుద్ధి

మన జీవిత ప్రయాణం లో మనం ఎన్నో విషయాల ను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల



ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యాభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గుర్రైదానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.


# శాంతిపథంలో తొలి మెట్టు

మనం చదువుకోవాలంటే బడికి వెళ్ళాలి. ఆడుకోవాలంటే ఆట వస్తువులు బజార్లో దొరుకుతాయి. ఇలా మనకు కావలసింది ఏదైనా మన దగ్గర లేదనే విషయాన్ని ప్రపంచం మనకు నేర్పుతుంది. శాంతి విషయంలోనూ ఇలాగే ఆలోచిస్తాం. కానీ అది ఎక్కడో బయట ఉండదు. మన లోపలే ఉంటుంది. ఇది మనం తెలుసుకోవలసిన అతి ముఖ్యమైన విషయం. శాంతి పథంలో ఇదే తొలిమెట్టు.

**శాంతి మీలోనే ఉంది :** మీరు తొలి అడుగు వెయ్యవలసింది ముందుకు కాదనీ, వెనక్కి అనీ నేను చెప్పినప్పుడు చాలామంది 'ఎప్పుడూ ముందుకే అడుగు వెయ్యాలి కదా!' అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మనం ముందుకు కాదు, లోపలివైపు అడుగు వెయ్యాలి. ఎందుకంటే మీకు అవసరమైన శాంతి మీలోనే నిక్షిప్తం అయి ఉంది. ఇప్పుడు కూడా ఉంది. మీరు కోపంతో రగిలిపోతున్న సమయంలో కూడా ఉంటుంది. అలాగే మీరు దుఃఖంలో విలవిలలాడిపోతున్న సమయంలో, సుఖసంతోషాలతో తులతూగుతున్న సమయంలో కూడా ఉంటుంది. ప్రపంచంలో ఎవరు ఎక్కడ ఉన్నా, కటిక పేదవారైనా, గొప్ప ఐశ్వర్య వంతులైనా ప్రతి ఒక్కరూ దాన్ని స్వయంగా అనుభూతి పొందవచ్చు.

**అది అసాధ్యం కాదు**

ఎవరికో దాహంగా ఉందని తెలిసి... నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను. "అతని దాహం తీరిపోయి ఉంటు ందా?" అని



ఎవరైనా అడిగిత "నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను, తప్పకుండా తీరిపోయి ఉంటుంది" అని చెబుతాను. కానీ ఆ వ్యక్తి నీరు తాగకుండా ఉంటే దాహం ఎలా తీరుతుంది? శాంతి విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. యుద్ధాలు జరగకపోతే శాంతి ఏర్పడుతుందని భావిస్తారు. కానీ శాంతిగా ఉన్నప్పుడు యుద్ధం ఎలా మొదలైంది? కాబట్టి ఏవైతే జరుగుతున్నాయో వాటన్నిటికీ కారణం శాంతి లోపించడం. 'ఇంతమందిని శాంతి పథంలో నడిపించడం అసాధ్యం' అని మీకు అనిపించవచ్చు.

కానీ ఈ ప్రపంచంలో యాభై శాతం మంది శాంతిపథంలో అడుగు పెట్టినా మిగిలిన వారిపై ఆ ప్రభావం తప్పకుండా ఉంటుంది. మీరు గడిపే ఏ క్షణమైన మళ్ళీ తిరిగిరాదని గుర్తించి, ప్రతి రోజునూ కాపాడు కోవాలి. వృధాగా గడిచి పోకుండా చూసుకోవాలి.

# భీష్మ ఏకాదశి.. ఆ రోజు ఏం చేస్తే మంచిదంటే..?

ఏడాదికి 12 మాసాలు వాటిలో అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటి మాఘమాసం. ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాసం ఇది. ఈ మాసంలో చేసే నదీ, సముద్ర స్నానం కానీ పూజలకు కానీ ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అటువంటి మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశిని.. భీష్మ ఏకాదశిగా జరుపుకొంటారు. భీష్మ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామాలు చదివితే అద్భుతమైన ఫలితం ఉంటుందని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు. ఈ భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి, అంతర్వేది ఏకాదశి అని కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**భీష్మ ఏకాదశి రోజు.. వీటిని తప్పక పాటించాలి :**



భీష్మ ఏకాదశి రోజు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ రాసి గుమ్మానికి తోరణాలు కట్టాలి. తల స్నానం చేసి పసుపు రంగు దుస్తులు లేదంటే సుచిగా ఉన్న దుస్తులను ధరించి శ్రీమహా విష్ణువును ఆరాధించాలి. ఉపవాసం ఉండాలి. రాత్రి జాగరణ చేస్తే ఇంకా మంచిది. భీష్ముడు తండ్రికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్నారు. విష్ణు సహస్రనామాలు చదవడం వల్ల దు:ఖాల నుంచి బయట పడవచ్చు. కురుక్షేత్ర యుద్ధంలో భీష్ముడు గాయపడతాడు. ఆయన అంపశయ్యపై ఉన్నప్పుడు ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధిస్తాడు. ఈ పరమ పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశిగా ప్రజలంతా జరుపుకొంటారు. విష్ణు సహస్రనామాల జపించడం వల్లే.. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయాన్ని అందుకున్నారని చెబుతారు. అదీకాక విష్ణు సహస్రనామ పారాయణం చాలా విశిష్టమైనది. ఇది ప్రతి రోజు పారాయణం చేయడం వల్ల విశేష ఫలితం సంప్రాప్తిస్తుందని చెబుతారు.

# మహా కుంభమేళాలో నాగ సాధువులు.. వారి గురించి ఈ ఆశ్చర్యకర విషయాలు తెలుసా?

ప్రస్తుతం ప్రయోగరాజ్‌లో జరుగుతున్న కుంభ మేళాలో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగసాధువులకు కేటాయిస్తారు. తల నుంచి కాలి వరకు బూడిద.. త్రిశూలాలు, కత్తులు, ఢమరకం ధరించి విచిత్ర ఆహార్యం.. వాళ్లకు బంధాలు, అనుబంధాలు ఉండవు. సర్వం పరిత్యజించిన సన్యాసులు. చలి కాలమైనా, వేసవి కాలమైనా దిగంబరులుగానే ఉంటారు. జనావాసాలకు దూరంగా సాధనే ప్రపంచంగా



గడుపుతారు. కుంభమేళా సమయంలో మాత్రమే జన సామాన్యంతో కలుస్తారు. ప్రస్తుతం ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా లో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగ సాధువులకు కేటాయిస్తారు. బూడిద, భస్మం, గంధం మొదలైన అలంకరణలతో వచ్చే నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత తిరిగి జన సామాన్యులకు దూరం అయిపోతారు.

ప్రపంచం లోనే అతి పెద్ద మత సమ్మేళనం అయిన కుంభమేళా ప్రారంభం కాగానే, నాగ సాధువుల గురించి చర్చ మళ్లీ మరోసారి తెర పైకి వచ్చింది. దేవాలయాలలో పూజారులు లేదా మఠాలలో నివసించే సన్యాసుల వలే కాకుండా, నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత మళ్లీ కనిపించరు.

# లక్ష్మీదేవికి గుడ్లగూబ, విష్ణుమూర్తికి గరుత్మంతుడు వాహనం ఎలా అయ్యిందంటే..

నారదుడు గానబంధు వద్ద సంగీతం వెయ్యేళ్ల పాటు నేర్చుకున్నాడట. కఠోర దీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహ పాఠకులంతా పొగిడేస్తుంటే సంగీతంలో తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బిపోయాడు. నారదుడి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక ఆనందంతో గురువు ఉలూకపతి వద్దకు వెళ్లి గురు దక్షిణగా ఏం కావాలో కోరుకోమన్నాడు. దీనికి ఉలూకపతి ఈ ధరాతలం ఉన్నంత వరకూ సంగీత కళతో పాటు తాను కూడా గుర్తుండిపోయే వరాన్ని ప్రసాదించమని కోరాడు. అలా తన మనసులోని మాట బయట పెట్టాడు. నారదుడు మాత్రం అది చాలా చిన్న కోరిక అని.. అది తను తీర్చాల్సిన అవసరం లేదని.. ఉలూకపతికి ఉన్న సంగీత పాండిత్యమే తీర్చుతుందని చెప్పాడు. భూమిపై సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి ఢోకా లేదని తెలిపాడు. తనకు



సంగీత విద్యను నేర్చినందుకు ప్రతిగా తానే గురుదక్షిణ చెల్లిస్తానని చెప్పాడు. గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవా భాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధిస్తున్నానని నారదుడు వెల్లడించాడు. అలాగే



ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరిస్తావని చెప్పాడు. నారదుడు ఇచ్చిన వరంతో ఉలూకపతి.. శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి వాహనంగా మారాడు.

# థార్ ఎడారి సమీపంలోని ఈ ఆలయాల గురించి తెలిస్తే..

రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి 35 కి.మీ దూరంలో, థార్ ఎడారి సమీపంలో ఉన్న పట్టణంలో ఐదు దేవాలయాలున్నాయని తెలుసుకున్నాం కదా. ఇప్పటికే బార్మర్ కొండపై ఉన్న రెండు ఆలయాల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు మిగిలిన మూడు ఆలయాల గురించి తెలుసుకుందాం. 3వ శతాబ్దంలో నిర్మించబడిన అతి పురాతన ఆలయం శ్రీ నకోడ జైన్ దైవాలయం. ఈ ఆలయాన్ని చాలా సార్లు పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఆలంషా ఆక్రమించి దోచుకున్నాడు. అయితే ఈ ఆలయంలోని విగ్రహాన్ని స్థానికులు దాచడంతో ఆలంషాకు చిక్కలేదు. ఆ తరువాత 15వ శతాబ్దంలో విగ్ర



హం తిరిగి తీసుకొచ్చి ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాల్లో మిగిలిన రెండు దేవాలయాల్లో ఒకటి.. దేవక-సూర్య దేవాలయం. ఈ ఆలయాన్ని 12వ లేదా 13వ శతాబ్దంలో బార్మర్ నుండి 62 కి.మీ.ల దూరంలో బార్మర్-జైసల్మేర్ రోడ్డు వెంబడి ఉన్న దేవ్కా అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయం అద్భుతమైన వాసు శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం. ఈ గ్రామంలో గణేశుడి రాతి శిల్పాలున్న మరో రెండు దేవాలయాల శిధిలాలు కూడా ఉన్నాయి. జసోల్‌లో రాణి భటియాని అనే ఆలయం ఉంది. రాణి భటియాని మంగనియార్‌కు దివ్య దర్శనం ఇచ్చినట్లు చెబుతారు.

కాబట్టి రాణి భటియాని.. మంగనియర్ బార్డ్ కమ్యూనిటీ ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ దేవతను మజిసా లేదా తల్లి అని కూడా పిలుస్తారు. రాజపుత్ర రాణి అయిన ఆమె తర్వాతి కాలంలో దేవతగా మారిందట.

# తిరునల్లార్ శని దేవాలయంలోని నల పుష్కరిణి విశిష్టత

తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో రెండు నదుల మధ్య తిరునల్లార్ శని దేవాలయం ఉంది. ఈ ఆలయంలో శనితో పాటు శివుడు కూడా కొలువై ఉన్నాడు. ఇక్కడ ముందుగా శనీశ్వరుడిని దర్శించుకున్న మీదట శివుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న నల పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల శని దోషాలు తొలగిపోతాయని చెబుతారు. అందుకే భక్తులు తప్పనిసరిగా ఇక్కడకు వస్తే నలపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. నలపుష్కరిణి విశిష్టతను తెలిపే కథ ఒకటుంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. విదర్భ చక్రవర్తి భీమునికి దమయంతి అనే కూతురు ఉంది. ఆమె అపురూపమైన అందగత్తె. ఆమె ముగ్ధ మనోహర రూపానికి రాజులు, దేవతలంతా దాసోహమై ఆమెను వివాహం చేసుకునేందుకు యత్నించారు. దమయంతి మాత్రం వారం దరినీ కాదని నల మహారాజును వివాహం చేసుకుంది. తమను కాదని నల మహారాజును దమయంతి వివాహం చేసుకోవడం దేవతలకు అస్సలు నచ్చలేదట. వారంతా శని దేవుని వద్దకు వెళ్లి ఆ జంటను ఇబ్బందులు పెట్టమని



వేడుకున్నారంట. సరేనన్న శనీశ్వరుడు నలుడిని అష్టకష్టాల పాలు చేశాడట. రాజ్యం, సిరి సంపదలు అన్నీ పోవడంతో బంధువులు కూడా దూరం పెట్టారట. చివరకు నలుడికి భార్య కూడా దూరమైందట. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. దేశదేశాలు తిరిగి తిరునల్లార్ శని దేవాలయానికి వచ్చి అక్కడి పుష్కరిణిలోస్నానమాచరించి శివుడిని పూజించాడట.

అంతే నలునికి శని బాధలు తొలగిపోయి ఆయన రాజ్యం ఆయనకు దక్కిందట. అందుకే ఈ పుష్కరిణికి 'నలతీర్థం' అని పేరు వచ్చింది.

# మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బు భరించలేనంత బాధను జయించాను


మైదానంలో అతడొక పరుగుల యంత్రం. క్రీజులోకి వచ్చాడంటే మెరుపు షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాడు. ఐపీఎల్‌లో ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ కుర్రాడు.. టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు. ఇటీవలే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా.. జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు తిలక్ వర్మ .ఉత్కంఠ రేపిన ఫైనల్లో చిరస్మరణీయ ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన తిలక్.. మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడ్డాడు. ఇప్పటివరకూ రహస్యంగానే ఉన్న ఈ విషయాన్ని 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్'అనే షోలో వెల్లడించాడీ చిచ్చరపిడుగు. ఇంతకూ ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డాడో తెలుసుకుందాం.పొట్టి క్రికెట్‌లో దూకుడే కాదు పరిస్థితులకు తగ్గట్టు ఆడడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి గేర్ మార్చి.. మ్యాచ్ విన్నర్‌గా నిలిచే ఆటగాళ్లు కొందరే. అలాంటి వాళ్లలో తిలక్ వర్మ ఒకడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో పరుగుల వరద పారించిన ఈ యువకెరటం.. టీమిండియా తరఫున హ్యాట్రిక్ టీ20 శతకాలతో చరిత్ర సృష్టించాడు. ఆటే కాదు ఫిట్‌నెస్‌లోనూ తిరుగులేని తిలక్.. గడ్డు రోజుల్ని ఎదుర్కొన్నాడు. 2022లో భారత ఏ జట్టుతో పాటు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాడీ యంగ్ క్రికెటర్.తొలి అనధికారిక టెస్టులో విధ్వంసక బ్యాటింగ్ చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 33 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. అయితే.. ఆ తర్వాత ఒక్కసారిగా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. అప్పటిదాకా దంచేసిన అతడు 101ఆ సమయంలో ముంబై ఇండియన్స్ సహ యజమాని ఆకాశ్ అంబానీ.. బీసీసీఐ ఎంతో సహకరించారు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించారు. వారి సాయాన్ని నేను





మరువలేను అంటున్నాడీ ఆసియా కప్ హీరో.'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే టీవీ షోలో హోస్ట్ గౌరవ్ కపూర్ తో మాట్లాడుతూ సంచలన విషయాలు పంచుకున్నాడు తిలక్. 'నా మొదటి ఐపీఎల్ తర్వాత ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే.. నేను ఫిట్‌గా ఉండేందుకు ప్రాధాన్యం ఇచ్చేవాడిని. కానీ, నా వల్ల కాలేదు.ఐస్ బాత్ మాత్రమే చేసేవాడిని. అయితే.. నా శరీరానికి కోలుకు నేందుకు తగినంత సమయం ఇవ్వ లేదు. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజుల్లోనూ జిమ్‌కు వెళ్లేవాడిని. ఫలితంగా కండరాల మీద ఒత్తిడి పెరిగి.. ముక్కలవ్వసాగాయి. ఫలితం గా. నరాలు చాలా గట్టిగా మారేవి. అప్పుడు నేను బంగ్లాదేశ్‌లో ఏ జట్టుతో అనధికారిక టెస్టు ఆడుతున్నా. కండరాల నొప్పిని భరిస్తూనే సెంచరీ కొట్టాను. కానీ, శతకం తర్వాత నా కళ్లు మసకగా మారాయి.నా చేతి వేళ్లు ఎటూ కదల్చడానికి వీల్లేకుండా బిగుసుకుపోయాయి. అప్పుడు నేనొక బండరాయిలా మారినట్టు అనిపించింది. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాను.. డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాక చేతుల నుంచి గ్లోవ్స్ రాకపోవడంతో కత్తిరించారు. నా పరిస్థితి తెలియగానే ముంబై ఇండియన్స్ నుంచి ఆకాశ్ ఫోన్ చేసి ఆరా తీశాడు. అప్పటి బీసీసీఐ కార్యదర్శి జై షాతో ఆయనే మాట్లాడి వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. నన్ను పరీక్షించిన వైద్యలు ముందే అస్పత్రికి రావాల్సిందని.. ఇంకొంచెం ఆలస్యం చేసి ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉండేవని, ప్రాణాపాయం ఉండేదని అన్నారు. నరాల ద్వారా ఇంజక్షన్ ఇవ్వాలని చూశారు. కానీ. చేతులు గట్టిగా మారడంతో సూదులు విరిగిపోయేవి. ఆ సమయంలో నన్ను అమ్మ ఎంతో బాధ పడింది. కానీ.. వైద్యుల మెరుగైంది. కొన్ని నెలలు విశ్రాంతి తీసుకున్నాక ఎన్‌సీఏలో ఫిట్‌నెస్ సాధించాను' అని తిలక్ తన జీవితంలోని క్లిష్టమైన రోజులను ఎదుర్కొన్న తీరును వివరించాడు.

# దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా




గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంట్ వేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.ఈ ఏడాదిలోనూ.అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్-జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది. ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటం గమనార్హం. అయితే మొత్తం లావాదేవీల విలువలో వీటి వాటా 9 శాతమే (రూ.143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా 17,221 కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు) మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్‌నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాపరంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటి విలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# మీరు నిద్రపోతున్నా మీ సంపద పెరగాలి

ఉద్యోగాలతో సంతృప్తి లేనివారు, ఇంట్లోనే ఉంటూ డబ్బు సంపాదించాలనుకునే వారి కోసం ఈ ఐడియాలు. మీరు నిద్రపోతున్నా కూడా ఆదాయం వచ్చే టాప్ 5 ఆన్‌లైన్ వ్యాపార ఆలోచనలను ఈ కథనం అందిస్తుంది. డ్రాప్‌షిప్పింగ్, డిజిటల్ ఉత్పత్తులు, అఫ్లియే టెడ్ మార్కెటింగ్ వంటి మార్గాలతో మీ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందండి.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే.. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం .డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుం డానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి డ్రాప్‌షిప్పింగ్ మంచి ఎంపిక. మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుండానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి



డ్రాప్‌షిప్పిం గ్ మంచి ఎంపిక. మీరు ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర సైట్‌లు దానికి మంచి కమిషన్ ఇస్తాయి. అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. ఇంటి నుండి డబ్బు సంపాదించడానికి అఫ్లియేటెడ్ మార్కెటింగ్ అత్యంత ప్రాచుర్యం పొందిన మార్గం. మీరు మీ బ్లాగ్, యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూప్‌లో కొన్ని బ్రాండ్‌ల ఉత ్పత్తుల లింక్‌లను షేర్ చేయవచ్చు. దాని ఆధాం ్‌ంగా షాపింగ్ తర్వాత మీకు మంచి కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర డిజిటల్ ఉత్పత్తులు.. మీరు ఫైనాన్స్, ఫిట్ నెస్, విద్య, వ్యక్తిత్వ వికాసం లేదా మరేదైనా నిపుణులైతే, ఒక ఇ-బుక్‌ను సృష్టించండి, ఆన్ లైన్ కోర్సును సృష్టించండి, దానిని అమ్మండి. ఈ కంటెంట్ సృష్టించబడిన తర్వాత, ఈ కంటెంట్ మీకు సంపాదించడానికి అవకాశం ఇస్తుంది. నోషన్, కాన్వా లేదా గూగుల్ డాక్స్ సహాయంతో డిజిటల్ ఉత్పత్తులను సృష్టించవచ్చు. వాటిని గమ్రోడ్, పేహిప్ లేదా ఉడెమీ వంటి ప్లాట్‌ఫామ్‌లలో విక్రయించవచ్చు.డిజైన్లు ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండిల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చు.డిజైన్లు అమ్మండి.. మీరు డిజైన్లను సృష్టించడంలో ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్ ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండి ల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చుస్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మ ్‌తను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు. స్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మ కతను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు.

# మూడో వన్డేకు ఎడ్వర్డ్స్ టీ20ల్లోకి మ్యాక్స్‌వెల్




సిడ్నీ: ఇండియాతో ఆదివారం సిడ్నీలో జరిగే మూడో వన్డేకోసం ఆస్ట్రే లియా జట్టు మార్పులు చేసింది. న్యూ సౌత్‌వేల్స్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను జట్టులోకి తీసుకున్నది. ఇక రెండు జట్ల మధ్య జరిగే టీ20ల కోసం గ్లెన్ మ్యాక్స్‌వెల్, బెన్ డ్వార్షియస్ కు కూడా అవకాశం ఇచ్చింది. మరో ఫాస్ట్ బౌలర్ మహలి బియర్డ్‌మ్యాన్‌కు కూడా టీ20ల్లోకి తీసుకు న్నారు. ఆటగాళ్ల మార్పు గురించి క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. వన్డే బృందం నుంచి మార్నస్ లబుషేన్‌ను కూడా తప్పిస్తున్నట్లు పేర్కొ న్నది. క్వీన్స్‌ల్యాండ్ షెఫీల్డ్ టోర్నీలో పాల్గొనేందుకు అతనికి పర్మిషన్ ఇచ్చారు.జోష్ హేజిల్‌వుడ్, సీన్ అబ్బాట్ .. టీ20 సిరీస్‌లో చివరి మ్యా చ్‌లను మిస్‌కానున్నారు. హేజిల్‌వుడ్ కేవలం తొలి రెండు టీ20లను మా త్రమే ఆడనున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఆడిన మాథ్యూ కుహ నేమాన్.. రెండో వన్డేకు మిస్ అయ్యాడు. జంపా జట్టులోకి రావడంతో అతన్ని తప్పించారు. అయితే సిడ్నీలో జరిగే మూడో వన్డేకు మళ్లీ అతన్ని తీసుకున్నారు. అదనపు వికెట్ కీపర్‌గా జోష్ ఫిలిప్‌ను తీసుకున్నారు. మ్యాక్స్‌వెల్ చివరి మూడు టీ20 మ్యాచుల్లో ఆడనున్నాడు.20 ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్‌ను చివరి మూడు టీ20 మ్యాచ్‌లకు ఎంపిక చేశారు. దేశవాళీ లీగ్ మ్యాచుల్లో బియర్డ్‌మ్యాన్ సంచలనం సృష్టిస్తున్నాడు. దీంతో అతనికి జాతీయ జట్టులో అవకాశం కల్పించనున్నారు. ఇటీవల ఇండియా ఏతో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా ఏ తరఫున ఎడ్వర్డ్స్ రాణించాడు. దీంతో అతనికి మూడో వన్డే కోసం పిలుపు ఇచ్చారు.

# అడిలైడ్‌లోనూ అదే తీరు



17 ఏళ్లుగా అడిలైడ్‌లో భారత జట్టుకు ఓటమి లేదు.. పైగా ఇక్కడ వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన అనుభవం.. అంతేకాకుండా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అచ్చొచ్చిన మైదానం. ఇన్ని అనుకూలతల మధ్య రెండో వన్డే బరిలోకి దిగిన టీమిండియా కచ్చితంగా నెగ్గి సిరీసలో నిలుస్తు oదనుకున్న ఆశలు అడియాశలే అయ్యాయి. రోహిత్ ఆకట్టుకున్నా, విరాట్ రెండోసారీ డకౌట్ కాగా.. అటు వరుసగా రెండు విజయాలతో ఆతిథ్య ఆసీస్ జట్టు సిరీస్ కూడా దక్కించుకుంది. అడిలైడ్: అత్యంత పటిష్టమైన జట్టుతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియాకు మరో పరాభవం. ఒత్తిడిని అధిగమిస్తూ వెటరన్ స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (73) బ్యాటింగ్‌లో చెలరేగినా.. బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. ఫలితంగా గురువారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ రెండు వికెట్ల తేడాతో నెగ్గింది. అలాగే మూడు వన్డేల ఈ సిరీసను మరో మ్యాచ్ ఉండగానే 2-0తో దక్కించుకుంది. నామమాత్రపు ఆఖరి వన్డే శనివారం సిడ్నీలో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (61), అక్షర్ పటేల్ (44), హర్షిత్ (24 నాటౌట్) రాణించారు. స్పిన్నర్ ఆడమ్ జంపాకు నాలుగు, పేసర్లు బార్ట్‌లెట్‌కు మూ డు, స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఆసీస్ 46.2 ఓవర్లలో 265/8 స్కోరుతో గెలిచింది. షార్ట్ (74), కూపర్ (61 నాటౌట్) అదరగొట్టారు. సుందర్, అర్ష్‌దీప్, హర్షిత్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆడమ్ జంపా నిలిచాడు.కూపర్ అజేయంగా..: ఈ పిచ్‌పై 265 పరుగుల ఛేదన కష్టమే అనిపించినా వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ షార్ట్, మిడిలార్డర్‌లో 22 ఏళ్ల కూపర్ కనోలీ, ఓవెన్ సులువు చేశారు. భారత బౌలర్లు చివర్లో వికెట్లు తీసి ఉత్కంఠ నెలకొల్పినా.. ఛేదనకు పుష్కలంగా బంతులు మిగిలి ఉండడంతో ఆసీసకు ఇబ్బంది ఎదురుకాలేదు. ఓపెనర్లు హెడ్ (28), మార్ష్ (11) విఫలమయ్యారు. అయితే షార్ట్ మాత్రం రెన్షా (30)తో మూడో వికెట్‌కు 55, కూపర్‌తో ఐదో వికెట్‌కు 55 రన్స్ జోడించి 36వ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత కూపర్ బాధ్యత తీసుకుని హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. ఓవెన్ సహకారంతో ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించాడు. చివర్లో విజయానికి 34 బంతుల్లో 10 రన్స్ కావాల్సిన వేళ 2 వికెట్లు కోల్పోయినప్పటికీ.. కూపర్ మరో 22 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.ఆదుకున్న రోహిత్-శ్రేయాస: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ స్కోరు 250 దాటగలిగిందంటే రోహిత్ శర్మ పోరాటమే కారణం. అతడికి శ్రేయాస్ సహకరించడంతో మూడో వికెట్‌కు 118 పరుగులు సమకూరాయి. అయితే ఆరంభంలో రోహిత్ తీవ్రంగా తడబడ్డాడు. తానెదుర్కొన్న తొలి 32 బంతుల్లో కేవ లం 8 పరుగులే చేయడంతో పాటు మూడుసార్లు అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అటు పేసర్ బార్ట్‌లెట్ ఏడో ఓవర్‌లో కెప్టెన్ గిల్ (8), విరాట్ (0)ల వికెట్లు తీయడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో పడింది. ఈ దశలో రోహిత్‌కు శ్రేయాస్ జత కట్టాడు. ఆ తర్వాత రోహిత్ 19వ ఓవర్‌లో రెండు సిక్సర్లు, శ్రేయాస్ ఫోర్‌తో 17 రన్స్ రాబట్టారు. ఇదే క్రమంలో ఇద్దరూ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అయితే వీరు స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరగా, అటు హాజెల్‌వుడ్ మధ్య ఓవర్లలో రన్స్‌ను కట్టడి చేశారు. అక్షర్ బౌండరీలతో ఆకట్టుకున్నా మరో ఎండ్ నుంచి సహకారం అందలేదు. ఒకే ఓవర్‌లో అక్షర్, నితీశ్ (8)లను జంపా పెవిలియన్‌కు చేర్చడంతో భారీ స్కోరుపై ప్రభావం పడింది. కానీ తొమ్మిదో వికెట్‌కు హర్షిత్-అర్ష్‌దీప్ (13) జోడీ 37 పరుగులు జత చేయడంతో సవాల్ విసిరే స్కోరందుకుంది.

# పతంజలి క్రెడిట్ కార్డు




యోగా గురువు రాందేవ్ బాబా నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఇప్పుడు కేవలం ఆయుర్వేద ఉత్పత్తులకే పరిమితం కావడం లేదు. తమ కస్టమర్లను డిజిటల్ చెల్లింపుల వైపు ప్రోత్సహించడంలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంక్‌లతో కలిసి పతంజలి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను మార్కెట్లో విడుదల చేసింది. ఈ కార్డులు పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసే వినియోగదారులకు ప్రత్యేక డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్, రివార్డులను అందిస్తాయి. దీన్ని ద్వారా పతంజలి తమ కస్టమర్లకు ప్రతి కొనుగోలుపై అదనపు ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ సహకారంతో పతంజలి గోల్డ్, ప్లాటినం అనే రెండు రకాల కార్డులను అందిస్తోంది. పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసేవారికి ఈ రెండు కార్డులు ప్రతి నెలా 10శాతం క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. గోల్డ్ కార్డుపై మొదటి లావాదేవీపై స్వాగత రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. అదనంగా విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, హోటల్ బసలు, సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాంఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం ప్లాటినం కార్డుకు వార్షిక రుసుము ఉన్నప్పటికీ ఒక నిర్దిష్ట వార్షిక ఖర్చు పరిమితిని చేరుకుంటే ఈ ఛార్జీని రద్దు చేస్తారు. భాగస్వామ్యంతో రూపే సెలక్ట్, రూపే ప్లాటినమ్ కార్డులు అందుబాటులోకి వచ్చాయి. ఇవి పతంజలి స్టోర్లతో పాటు ఇతర వ్యాపార ప్రాంతాలలో కూడా రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఈ కార్డులతో మొదటి లావాదేవీపై 300 కి పైగా రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. పతంజలి స్టోర్లలో రూ.2,500 కంటే ఎక్కువ కొనుగోళ్లపై కస్టమర్లు 2శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. ఈ కార్డులు సమగ్ర బీమా కవరేజ్, 300 కి పైగా బిజినెస్ ఆఫర్ల నుండి ప్రయోజనాలను కూడా అందిస్తాయి.స్వదేశీ సమృద్ధి కార్డుదారులకు బోనస్:పతంజలి స్వదేశీ సమృద్ధి కార్డును ఉపయోగిస్తున్న కస్టమర్ల కోసం ప్రత్యేక ప్రయోజనం ఉంది. %ళా%పతంజలి క్రెడిట్ కార్డుతో చేసే రీఛార్జ్‌లు లేదా లావాదేవీలపై వీరికి అదనంగా 5-7శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. సాధారణ పతంజలి కస్టమర్‌లు ప్రతి కొనుగోలుపై మరింత ఎక్కువ ప్రయోజనాలు పొందేలా ఈ ఫీచర్ రూపొందించబడింది

# కిరణ్ అబ్బవరం మాస్ డ్యాన్స్




టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు ఫుల్ జోష్ మీదున్నాడు. క సినిమా తర్వాత ఆ స్థాయిలో కె ర్యాంప్ చిత్రంతో మరో విజయాన్ని అందుకున్నాడు. దీపావళీ సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది. ఈ చిత్రానికి అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుండగా.. మరోసారి కిరణ్ యాక్టింగ్ అదరగొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందులో కిరణ్ జోడిగా యుక్తి తరేజా నటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా ప్రారంభంలో హీరో.. ఇదేమిటమ్మా మాయా మాయా మైకం కమ్మిందా అంటూ సీనియర్ హీరో రాజశేఖర్ పాటను రీక్రియేట్ చేశారు. ఈ పాటలో మాస్ స్టెప్పులతో అదరగొట్టాడు. మూవీ ప్రారంభంలోనే కావాల్సినంత ఊపు తెప్పించాడు. ఇక ఈ పాట ఇప్పుడు మళ్లీ థియేటర్లలో రచ్చ చేస్తుంది.సినిమాకు మంచి ఎనర్జీ ఇచ్చిన ఈ పాట వీడియోను గురువార యూట్యూబ్ లో రిలీజ్ చేశారు. దీంతో ఈ పాట ఇప్పుడు ట్రెండింగ్ లో దూసుకుపోతుంది. ఇదేమిటమ్మా మాయ ఒరిజినల్ సాంగ్ సైతం ట్రెండింగ్ లోకి వచ్చింది. ఇంతకీ ఈ సాంగ్ ఏ సినిమాలోనిది గుర్తుకు వచ్చిందా.. ? సీనియర్ హీరో రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోనిది. ఈ చిత్రంలోని సాంగ్స్ అన్ని సూపర్ హిట్ అయ్యాయి. అప్పట్లో ఈ చిత్రానికి వందేమాతరం శ్రీనివాస్ సంగీతం అందించగా.. చిన్న చరణ్ లిరిక్స్ రాశారు. కుమార్ సాను, నిష్మా ఆలపించారు. ఈ పాటలో రాజశేఖర్ తో పాటు హీరోయిన్ గుర్లీన్ చోప్రా కనిపించగా.. ఎన్. శంకర్ దర్శకత్వం వహించారు.ఇక ఇప్పుడు ఈ పాటలో కనిపించిన హీరోయిన్ గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇందులో నటించిన గుర్లీన్ చోప్రా .. చండీగడ్ కు చెందిన అమ్మాయి. ఆయుధం సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఆ తర్వాత ఒక పెళ్లాం ముద్దు, రెండో పెళ్లాం వద్దు.. నేను సైతం, ఖాకీ, పాండవులు పాండవులు తుమ్మెద వంటి చిత్రాల్లో నటించింది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో నటించింది. 2020 నుంచి సినిమాలకు దూరంగా ఉండిపోయింది. నటుడు దేవిందర్ రాంధ్వాను పెళ్లి చేసుకున్న ఈ హీరోయిన్ కౌన్సిలింగ్ విత్ జీసీ పేరిట ఓ వెబ్ సైట్ నడిపిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది.

# రశ్మిక థామా బాలీవుడ్ మూవీ రివ్యూ




మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ ఇప్పుడు హారర్ కామెడీ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది. వరుసపెట్టి అదే తరహా సినిమాలను బ్యాక్ టు బ్యాక్ నిర్మిస్తూ ఆ జానర్ లోనూ తన సత్తాను చాటుకునే ప్రయత్నం చేస్తోంది. 'స్త్రీ, స్త్రీ 2, భేడియా, ముంజ్యా' తర్వాత అదే కోవలో 'థామా' చిత్రాన్ని నిర్మించింది. ఈ యేడాది ప్రారంభంలో ఈ సంస్థ నుండి వచ్చిన 'ఛావా' చిత్రంలో యేసు బాయి భోంస్లే గా నటించిన రశ్మికా మందణ్ణ 'థామా'లో తడ్కా అనే బేతాళురాలి పాత్రను పోషించింది. మరి దీపావళి కానుకగా వచ్చిన 'థామా' ఎలా ఉందో తెలుసుకుందాం. అలోక్ గోయల్ టీవీ ఛానెల్ రిపోర్టర్. ఏదో ఒక సంచలనం సృష్టించి వ్యూవర్స్ అటెన్షన్ ను తన వైపు తిప్పుకోవాలని తపన పడుతుంటాడు. ఓసారి దట్టమైన అడవిలోకి షూట్ కోసం స్నేహితులతో వెళ్ళి, అక్కడ ఎలుగుబంటి దాడికి గురవుతాడు. అతన్ని బేతాళురాలైన తడ్కా (రశ్మిక మందణ్ణ కాపాడుతుంది. మానవాతీత శక్తులు కలిగిన బేతాళులకు యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధికి అధిపతి. అయితే మనుషుల రక్తం తాగకూడదనే నిబంధనను ఉల్లంఘించడంతో వందేళ్ళ పాటు అతన్ని ఖైదీ చేస్తారు. తమలోని ఒకరు మనిషి రక్తం తాగితే... అతనికి విమోచన జరిగి, ఆ వ్యక్తి ఖైదీ కావాల్సి ఉంటుంది. అలోక్ మీద ప్రేమ పెంచుకున్న తడ్కా... అతని కోరిక మేరకు అడవిని వదిలి, సిటీలోకి అడుగు పెడుతుంది. బేతాళురాలైన తడ్కా... నగర జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంది? ఆమె కారణంగా బేతాళుడిగా మారిన అలోక్. ఆ జాతికి ఎలా అధిపతి అయ్యాడు? ఈ క్రమంలో భేడియాకు అతనికి మధ్య పోరాటం ఎందుకు జరిగింది? అనేది మిగతా కథ.'థామా' రిలీజ్ కు కొద్ది రోజుల ముందు నుండి 'భేడియా' చిత్రానికి దీనికి సంబంధం ఉంటుందనే ప్రచారం జరిగింది. అది వాస్తవమే! దర్శకుడు ఆదిత్య సర్పోత్దార్ తెలివిగా 'భేడియా'ను రంగంలోకి దించాడు. బేతాళుడిగా మారిన మనిషి రక్తం తాగితే... భేడియా(వరుణ్ ధావన్)శక్తి రెట్టింపు అవుతుంది. దాంతో అతను అలోక్ రక్తాన్ని తాగి... అతన్నే అంతం చేయాలని చూస్తాడు. తడ్కాతో కలిసి భేడియా ముప్పు నుండి అలోక్ తప్పించుకున్నా... సినిమా క్లయిమాక్స్ లో తిరిగి అతన్ని ప్రవేశ పెట్టి, దీనికి సీక్వెల్ ఉంటుందన్నట్టుగా దర్శకుడు ముగించాడు.'థామా' విషయానికి వస్తే... బేతాళుల ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్ళడం కోసం దర్శకుడు ఆదిత్య చేసిన ప్రయత్నం పెద్దంత సఫలం కాలేదు. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఎలాంటి ఉత్సుకతను కలిగించలేదు. రెండున్నర గంటల నిడివి ఉన్న ఈ మూవీలో ఎక్కడా హై మూమెంట్స్ కనిపించవు. తడ్కా ను తన ఇంటికి అలోక్ తీసుకొచ్చిన సందర్భంలో అతని తల్లిదండ్రులకు సంబంధించిన సీన్స్ కాస్తంత ఎంటర్ టైనింగ్ గా ఉన్నాయి. బేతాళుల చరిత్ర, వారిలో కొందరు మనుషులకు, వారికి మధ్య వారధిగా పని చేస్తూ జనజీవన స్రవంతిలో కలిసిపోవడం వంటి అంశాలేవీ ఆసక్తిని కలిగించేలా లేవు.నటీనటుల విషయానికి వస్తే ఆయుష్మాన్ ఖురానా నటన ఏమంత గొప్పగా లేదు. రశ్మిక మందణ్ణ ను గ్లామర్ పీస్ గానే దర్శకుడు చూపించాడు. ఆమెతో చేయించిన యాక్షన్ సీన్స్ కొంతమేరకు ఫర్వాలేదు. హీరో తల్లిదండ్రుల పాత్రలు పోషించిన పరేశ్ రావల్గీతా అగర్వాల్ పాత్రలే ప్రేక్షకులకు కాస్తంత రిలీఫ్ ఇచ్చాయి. బేతాళుల అధినేతగా నటించిన నవాజుద్దీన్ సిద్ధిఖీ నటన కూడా కృతకంగా ఉండి చికాకు తెప్పిస్తుంది. సినిమా చూస్తున్న ప్రేక్షకులలో కాస్తంత కదలిక వరుణ్ ధావన్ తెర మీద కనిపించే రెండు మూడు సీన్స్ లో కలుగుతుంది. అయితే ఆయుష్మాన్, వరుణ్ మధ్య పోరాట సన్నివేశాలు చెప్పుకోదగ్గ స్థాయిలో లేవు. సత్యరాజ్ ఇందులో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. ఆయుష్మాన్ ఖురానా, రశ్మిక మధ్య ప్రేమానుబంధాన్ని చూపడం కోసం మూడు లిప్ లాక్ సీన్స్ పెట్టారు. అలానే మలైకా అరోర, నోరా ఫతేహీలపై రెండు ఐటమ్ సాంగ్స్ తీశారు. ఆయుష్మాన్, రశ్మికపై చిత్రీకరించిన ఎరోటిక్ డాన్స్ మూమెంట్ సాంగ్ ఎండ్ టైటిల్స్ లో వస్తుంది. ఓ రకంగా దాన్ని కూడా ఐటమ్ సాంగ్స్ కేటగిరిలో చేర్చేయొచ్చు.ఎనిమిది వందల కోట్ల గ్రాస్ వసూలు చేసిన 'ఛావా' లో మహారాణి పాత్రను పోషించిన రశ్మిక మందణ్ణ అదే సంస్థ నిర్మించిన 'థామా'లో అందుకు పూర్తి భిన్నమైన పాత్రను చేసింది. 'ఛావా, థామా' మధ్యలో విడుదలైన రశ్మిక హిందీ చిత్రం 'సికందర్' ఫలితం సైతం ఆమెను నిరాశకే గురిచేసింది. ఏదేమైనా... మ్యాడ్ డాక్ సంస్థ నుండి ఇంతవరకూ వచ్చిన హారర్ కామెడీ చిత్రాల స్థాయిలో 'థామా' లేదనే చెప్పాలి. హారర్ కామెడీ చిత్రాలను ఇష్టపడేవారు 'థామా'కు వెళ్ళాలని అనుకుంటే హిందీ వర్షన్ బెటర్, తెలుగు డబ్బింగ్ పరమ చెత్తగా ఉంది.

# కేక పెట్టించిన కుర్ర భామ



షాలిని పాండే. అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ చిన్నది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ రెడ్డి సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఆతర్వాత కొన్ని ఆఫర్స్ అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించలేకపోయింది. షాలిని పాండే. అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ చిన్నది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ రెడ్డి సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఆతర్వాత కొన్ని ఆఫర్స్ అందుకుంది. షాలిని పాండే. అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ చిన్నది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ రెడ్డి సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఆతర్వాత కొన్ని ఆఫర్స్ అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించలేకపోయింది. ఈ అమ్మడు నటించిన సినిమాల్లో 118 సినిమా ఆ ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. మిగిలిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చేసే హడావిడి అంతా ఇంతా కాదు.కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించలేకపోయింది. ఈ అమ్మడు నటించిన సినిమాల్లో 118 సినిమా ఆ ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. మిగిలిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చేసే హడావిడి అంతా ఇంతా కాదు.తన అందాలతో కుర్రాళ్లకు గాలాలు వేస్తుంది. అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. అందం , అభినయం ఉన్న ఈ అమ్మడిని అవకాశాలు మాత్రం వరించడం లేదు. ఇక నెట్టింట ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు భారీ డిమాండ్ ఉంటుంది. నెటిజన్స్ ఈ బ్యూటీ ఫోటోల పై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.తన అందాలతో కుర్రాళ్లకు గాలాలు వేస్తుంది. అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. అందం , అభినయం ఉన్న ఈ అమ్మడిని అవకాశాలు మాత్రం వరించడం లేదు. ఇక నెట్టింట ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు భారీ డిమాండ్ ఉంటుంది. నెటిజన్స్ ఈ బ్యూటీ ఫోటోల పై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది.షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది.ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.

# కళ్లతోనే కవ్విస్తున్న కావ్య థాపర్

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఓవర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది.టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఓవర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు.టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఓర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు.ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది.ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది.బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించిందిబిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది.ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# బిగ్ బాస్ సీజన్ 9లో మరోసారి కెప్టెన్ కిరీటం ఇమ్మాన్యుయెల్‌దే



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో ఈ వారం జరిగిన కెప్టెన్సీ టాస్క్ రసవత్తరంగా సాగింది. ఫైనల్ రౌండ్ వరకు సస్పెన్స్ నింపిన ఈ టాస్క్‌లో చివరికి ఇమ్మాన్యుయెల్ విజేతగా నిలిచి కెప్టెన్ కిరీటం దక్కించుకున్నాడు. ఈసారి బిగ్ బాస్ పెట్టిన "దొంగల టాస్క్" ఆసక్తికరంగా సాగింది. ఇందులో హౌస్‌మేట్స్ తమ శక్తి, స్ట్రాటజీ, మరియు స్మార్ట్‌నెస్ చూపించాల్సి వచ్చింది. ఫైనల్ రౌండ్‌లో బిగ్ బాస్ సీజన్ 7లో చేసినట్టుగానే సర్కిల్‌లో బోన్ పట్టుకుని చివరి వరకు నిలబడే టాస్క్ ఇచ్చారు. ఈ టాస్క్‌లో చివరి వరకూ ధైర్యంగా నిలిచి బోన్‌ను విడవకుండా పట్టుకున్న ఇమ్మాన్యుయెల్‌నే బిగ్ బాస్ ఈ వారం కెప్టెన్‌గా ప్రకటించాడు.ఇప్పటికే ఒకసారి కెప్టెన్‌గా వ్యవహరించిన ఇమ్మాన్యుయెల్, రెండోసారి కూడా కెప్టెన్‌గా అవతరించడం విశేషం. ఈ సీజన్‌లో అతని గేమ్‌ప్లే, సెన్స్ ఆఫ్ హ్యూమర్‌కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. కామెడీతో హౌస్‌లో ఎంటర్టైన్ చేయడమే కాకుండా, టాస్కుల్లో తన ఫోకస్ చూపిస్తూ బలమైన కంటెస్టెంట్‌గా ఎదిగాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇమ్మాన్యుయెల్ దగ్గర ఉన్న పవర్ అస్త్రం ఈ వారం అతనికి అదనపు బూస్ట్ ఇచ్చిందని చెప్పాలి. గతంలో రామును సేఫ్ చేయడానికి ఆ పవర్ ఉపయోగించాలనుకున్నా, అప్పటికే రాము సేఫ్ కావడంతో ఆ ప్లాన్ ఫలించలేదు. అయినప్పటికీ, ఆ పవర్ అస్త్రం ఇమ్మాన్యుయెల్ గేమ్‌లో కీలకమైన టర్న్‌గా మారింది.హౌస్‌లో తన స్థానం బలపరుచుకుంటూ, ప్రేక్షకుల మనసుల్లోనూ చోటు సంపాదించుకున్న ఇమ్మాన్యుయెల్ ప్రస్తుతం టాప్ 5 కంటెస్టెంట్లలో ఒకరుగా సీజన్ ముగింపు దశకు చేరుతుండగా, ఈ కామెడీ కింగ్ తన కెప్టెన్సీతో ఆటను ఇంకాస్త సీరియస్ మోడ్‌లోకి తీసుకెళ్తాడా లేదా అనేది చూడాలి.

# మళ్లీ బాలీవుడ్ బాట పట్టిన రామ్ గోపాల్ వర్మ



భారత సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మళ్లీ వార్తల్లో నిలిచారు. ఎప్పుడూ కొత్త ఆలోచనలతో ఆకట్టుకునే ఆర్జీవీ, ఈసారి బాలీవుడ్ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకున్నారు. ఇప్పటికే తెలుగు, హిందీ భాషల్లో సంచలన విజయాలు అందుకున్న వర్మ..'శివ', 'సత్యా', 'సర్కార్' వంటి సినిమాలతో ఇండియన్ సినిమా హిస్టరీలో తన పేరు లిఖించుకున్నారు. నాగార్జునతో తీసిన శివ సినిమా తెలుగు ఇండస్ట్రీ రూపురేఖలనే మార్చేసింది. హిందీలో సత్యా, సర్కార్ సినిమాలు బాలీవుడ్ సినిమాటిక్ ట్రెండ్‌ను పూర్తిగా మార్చేశాయి.అయితే గత దశాబ్ద కాలంగా ఆర్జీవీ సినిమాలు అంచనాలకు తగ్గ స్థాయిలో ఆడడం లేదు.ఎక్కువగా క్రైమ్, అడల్ట్ కంటెంట్‌తో కూడిన కథలను ఎంచుకోవడం వల్ల విమర్శలపాలయ్యారు. అయినా కూడా ఆయన తన ప్రయోగాత్మకతను ఆపలేదు. ఇప్పుడు మాత్రం మళ్లీ ఫుల్ ఫోకస్‌తో బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వర్మ మాట్లాడుతూ ..నేను మళ్లీ బాలీవుడ్‌కి వెళ్తున్నాను. త్వరలోనే కొత్త హిందీ సినిమా షూటింగ్ ప్రారంభించబోతున్నాను. ప్రస్తుతం నా పూర్తి ఫోకస్ ఆ ప్రాజెక్ట్‌పైనే ఉంది అని వెల్లడించారు. ఆర్జీవీ దర్శకత్వంలో రూపొందనున్న తాజా సినిమా 'పోలీస్ స్టేషన్ మే భూత్' సినిమాలో నేషనల్ అవార్డ్ విన్నర్ మనోజ్ బాజ్‌పేయీ, అందాల భామ జెనీలియా డిసౌజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా కథ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందని సమాచారం.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com